శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

ఎంపీ వేమిరెడ్డి కృషితో

జిల్లాలో నెట్‌వర్క్ బలోపేతం

నెల్లూరు, మార్చి 17, ప్రభాతవార్త : నెట్‌వర్క్ లేని గ్రామాల్లో ఇకపై ప్రజలకు అందుబాటులోకి రానున్న టెలికాం సేవలు ఎంపీ కి ధన్యవాదాలు తెలియజేస్తున్న ఆయా గ్రామ ప్రజలు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, టెలికం అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో నెల్లూరు జిల్లాలో నెట్‌వర్క్ సమస్యలకు పరిష్కారం దొరుకుతోంది. ఆయన కృషితో 18 టవర్స్ మంజూరు చేసిన కేంద్ర టెలికాం శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఈ మేరకు ఆదేశాలిచ్చారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో మొబైల్ నెట్‌వర్స్ సమస్యలను టెలికం సభ్యులు, స్థానిక గ్రామస్థులు, ప్రజా ప్రతినిధులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దాంతో స్పందించిన ఎంపీ నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గంలోని పలు గ్రామాలలో మొబైల్ నెట్‌వర్క్ కనెక్టివిటీ లేని కారణంగా ఆయా గ్రామాల్లో ప్రస్తుతం మొబైల్ సేవలు అందుబాటులో లేవని కేంద్ర టెలికాం, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ దృష్టికి తీసుకొచ్చారు. టవర్స్ ఏర్పాటుతో ఇగవర్నమెంట్ సేవల పంపిణీ, ఆన్‌లైన్ విద్య, డిజిటల్ బ్యాంకింగ్ ద్వారా ఆర్థిక చేరిక, అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థలు, మొబైల్ కనెక్టివిటీపై ఆధారపడిన ఇతర ముఖ్యమైన సేవలను మెరుగుపరచవచ్చని వివరించారు. టవర్ల పరిధిలో లేని గ్రామాల్లో మొబైల్ టవర్లను ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, విజ్ఞప్తి చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కృషి మేరకు సంబంధిత శాఖ 18 టవర్స్ మంజూరు చేసింది. డిజిటల్ భారత్ నిధి (DBN), టెలికాం సర్వీస్ ప్రొవైడర్స్, మోలిక సదుపాయాల భాగస్వామి అయిన ఇండస్ టవర్స్ ద్వారా 18 టవర్స్ ఏర్పాటు కానున్నాయి. వీటిని 2026, డిసెంబర్ నాటికి ఏర్పాటు చేసేలా కేంద్ర మంత్రి సంబంధిత శాఖకు ఆదేశాలిచ్చారు. నియోజకవర్గాల వారీగా టవర్ల మంజూరు వివరాలు (డిజిటల్ భారత్ నిధి, ఇండస్ టవర్స్) ఆత్మకూరు నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలం మహిమలూరు, అనుమసముద్రంపేట మండలం చౌట భీమవరం, అనంతసాగరం మండలం పరికుంటపాడు, మర్రిపాడు మండలం చిలకపాడులో టవర్ మంజూరు అయ్యింది. కోవూరు నియోజకవర్గం ఇందుకూరు పేట మండలంలోని గంగవట్నం, కొడవలూరు మండలం ఆలూరుపాడు, విడవలూరు మండలం ఊటుకూరులో టవర్స్ మంజూరయ్యాయి. ఇక కందుకూరు నియోజకవర్గం వలేటివారిపాలెం మండలంలోని ప్రముఖ దేవాలయం మాలకొండ కు టవర్ మంజూరు చేశారు. కావలి నియోజకవర్గం అల్లూరు మండలం అల్లూరుపేట, బోగోలు మండలం జువ్వలదిన్నె, కావలి మండలం చలంచర్ల, దగదర్తి మండలం దుండిగం గ్రామాల్లో టవర్స్ మంజూరు అయ్యాయి. ఉదయగిరి నియోజకవర్గంలోని ఉదయగిరి మండలం కొండాయపల్లి, వరికుంటపాడు మండలం మహమ్మదపురం, విరువూరు, సీతారామపురం మండలం వేంపల్లి తోక, కొండాపురం మండలం వెలిగండ్ల, దుత్తలూరు మండలం ఏరుకొల్లు గ్రామాలకు టవర్స్ మంజూరు చేశారు. జిల్లాలో నెట్‌వర్క్ సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్న కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా అభివృద్ధిలో సహాయ సహకారాలు మరువలేనివని అన్నారు. కొత్తగా టవర్స్ మంజూరుతో ఆయా గ్రామాల ప్రజలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కృషితో తమకు ఇక నెట్‌వర్క్ సమస్యలు తొలగనున్నాయని హర్షం వెలిబుచ్చుతున్నారు.

పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం అండ

- మంత్రి 'ఆనం'

ఆత్మకూరు, మార్చి 17, ప్రభాతవార్త : ఆత్మకూరు పట్టణంలోని 70మంది లబ్ధిదారులకు మంగళవారం 44.63 లక్షల విలువైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి అందజేశారు. పార్టీ సభ్యత్వం తీసుకొని ప్రమాదంలో మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలకు 5లక్షలు వంతున భీమా మొత్తాన్ని అందజేశారు. ఈసందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ వివిధరకాల వ్యాధులకు వైద్యం చేయించుకొని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉదారంగా ఆర్థికసాయం అందించి అండగా నిలుస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంఅధికారం చేపట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు ఆత్మకూరు నియోజకవర్గంలోనే 742 మంది లబ్ధిదారులకు 6.94 కోట్ల రూపాయలను అందించి ఆ కుటుంబాలకు తోడుగా నిలిచారన్నారు. పేతలకు ప్రతి విషయంలోను మంచి చేయాలని ఆలోచనతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

నుడా కార్యాలయంలో ఏసీబి తనిఖీలు



నెల్లూరు కార్పోరేషన్, మార్చి 17 ప్రభాతవార్త : ఏసీబి అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న తనిఖీల్లో భాగంగా మంగళవారం నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంటు అథారిటి (నుడా) కార్యాలయంలోని ప్లానింగ్ విభాగంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంబగా పలు రికార్డులను పరిశీలించారు. ప్లానింగ్ విభాగంపై వచ్చిన పిర్యాదులు మేరకు తాము తనిఖీలు చేసినట్లు ఏసీబి అధికారులు వెల్లడించారు. ఈ తనిఖీల్లో ఏసీబి డిఎస్పి రామకిష్ణుడు, సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి ఆనంకి నాగలి బహుకరించిన నాయకులు

సంగం మార్చి 17 ప్రభాతవార్త సంగం మండలం అన్నారెడిపాళెం గ్రామానికి విచ్చేసిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డికి గ్రామానికి చెందిన చవ్వల రమేష్, నాని,చరత్ తేజా తదితరులు నాగలి బహుకరించారు. నాగలి పట్టుకొన్న మంత్రి వారిని అభినందించారు. గ్రామంలో వాటర్ ప్లాంట్‌కి నిర్మాణానికి మంత్రి భూమి పూజ నిర్వహించారు.

ఎరువుల దుకాణాలు తనిఖీలు

సైదాపురం, మార్చి 17, ప్రభాతవార్త

మండల కేంద్రమైన సైదాపురంలో ఉన్న ఎరువుల దుకాణాలను అగ్రికల్చర్ ఏడీఏ బి.శ్రీదేవి, మండల వ్యవసాయశాఖ అధికారిణి హైమావతి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల నిల్వ, రికార్డులను పరిశీలించారు.

విజిలెన్స్ సీఐ నరసింహారావుకు

మహోన్నత సేవా పతకం

నెల్లూరు క్రైం, మార్చి 17, ప్రభాతవార్త: నెల్లూరు జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగంలో సీఐగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న కె. నరసింహారావుకు రాష్ట్ర ప్రభుత్వ మహోన్నత సేవా పతకం లభించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజిత్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. నరసింహారావు గత రెండు దశాబ్దాలకు పైబడి నెల్లూరు జిల్లాలో పోలీస్ శాఖలో వివిధ హోదాల్లో పని చేస్తూ ప్రస్తుతం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్‌లో సీఐగా విధులు నిర్వర్తిస్తున్నారు. విధుల నిర్వహణలో ఎంతో నిబద్ధతతో ఉంటారని ఆయనకు పేరుంది. విజిలెన్స్‌లో బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాలో నకిలీ సిగరెట్లు, రేషన్ మాఫియా, మైనింగ్ మాఫియాలను నియంత్రించడంలో కఠినంగా వ్యవహరించి అందరి మన్ననలు పొందారు. సమర్థుడైన అధికారి పనితీరును ప్రభుత్వం గుర్తించి మహోన్నత సేవా పతకాన్ని ఇవ్వనుండడంపై జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం, మార్చి 17, ప్రభాతవార్త : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి మంగళవారం సాయంత్రానికి 622 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 62.726 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 200, ఎన్ఎఫ్‌సికి 700, పెన్నా డెల్టా 0 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 98.426 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

సాగర్ డిఫెన్స్ కంపెనీ మత్స్యకారులకు ఒక వరం

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 17, ప్రభాతవార్త జువ్వలదిన్నె వద్ద సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ కంపెనీ వల్ల మత్స్యకారులకు ఎలాంటి ఇబ్బంది ఉన్నట్లయితే ప్రభుత్వం వాటిని ముందుండి పరిష్కరిస్తుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణములో జరిగిన మత్స్యకారులు, అధికారులతో ముఖాముఖి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మత్స్యకారులు, అధికారులతో సుదీర్ఘ చర్చ అనంతరం మంత్రి కోల్లు రవీంద్ర పాత్రికేయులతో మాట్లాడుతూ చాలా రాష్ట్రాలు, దేశాలు సైతం సదరు సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ కంపెనీ ఏర్పాటుకై పోటీ పడుతున్నాయన్నారు. సమస్యలు ఏమైనా స్థానిక నాయకుల సహకారాలతో ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ స్థానికులు, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ కంపెనీ ఏర్పాటు వల్ల మత్స్యకారులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందిని, మత్స్య సంపద ఎక్కడ ఉన్నది, సైక్లోన్, అల్ప పీడనాల వల్ల సముద్రంలో ఇరుక్కొన్న వారిని రక్షించవచ్చని తెలిపారు. సుమారు రెండు వేల అయిదు వందల కోట్ల రూపాయల పెట్టుబడులతో 29 ఎకరాలలో డిఫెన్సు పరిశ్రమ ఏర్పాటు చేయడం జరుగుతున్నదన్నారు. ఉత్సాహం, తపన నేర్చుకోవాలనే దృక్పదం ఉన్న స్థానిక యువతకు ఉపాధి అవకాశం ఉంటుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సుమారు 114 ఎకరాలలో హార్బరును ఏర్పాటు చేయడం జరిగిందని, ముందు చూపుతోనే అనుబంద పరిశ్రమలు ఏర్పాటుకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు ఆకాశం ఉందన్నారు. నాణ్యమైన ఉత్పత్తులు మంచి గిరాకి ఉందన్నారు. సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ కంపెనీ చేసిన బోట్ల పరీక్షకి కేవలం 150 మీటర్లు కేటాయించడం జరిగిందని. పరిశ్రమల ఏర్పాటుకై స్థానికులు ఎవరైనా ముందుకు వచ్చినట్లయితే వారికి అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. 2014-15 లోని ముందు చూపుతో అప్పటి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రోత్సాహించారన్నారు. కృష్ణ పట్నం పోర్టు ఏర్పాటు ద్వారా నెల్లూరు రూపు రేఖలు మారాయన్నారు. 20 పాయంట్ల పాలసి అమలు ద్వారా రాష్ట్రానికి మరిన్ని పరిశ్రమలు రానున్నాయన్నారు. శాసన మండలి సభ్యులు బీదా రవిచంద్ర మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటం తరువాత కృష్ణ పట్నం పోర్టుకు ప్రత్యామ్నాయంగా జువ్వల దిన్నె ఫిషింగ్ హార్బరు ఏర్పడిందన్నారు. ఎక్కడా లేనివిదంగా జట్టి, మినీ హార్బరు స్థానంలో మెగా హార్బరు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సుమారు 288 కోట్ల రూపాయలతో హార్బరు ఏర్పాటు చయడం జరిగిందనారు. మంత్రి కోల్లు రవీంద్రకి నెల్లూరులోని పోర్టుల పై, మత్స్య కారులపై మంచి అవగాన ఉందన్నారు. జువ్వల దిన్నె హార్బరును స్థానిక శాసనసభ్యులు ఆధ్వర్యంలో నిర్వహణ కమిటి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. స్థానిక శాసన సభ్యులు కావ్య కృష్ణా రెడ్డి మాట్లాడుతూ కావలి నియోజికవర్గ మత్స్యకారులకు మంచి ఆస్తి జువ్వల దిన్నె హార్బరు అని కొనియాడారు. సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ కంపెన్ ఏర్పాటు వల్ల ఎలాంటి అసౌకర్యం కలుగదన్నారు. దళారులతో నిమిత్తం లేకుండా మార్కెటింగ్‌కు అవకాశం ఉంటుందన్నారు. రానున్న రోజులలో మరిన్ని పరిశ్రమలు రానున్నాయన్నారు. 990 మీటర్ల జెట్టితో పాటు సుమారు 1250 బోట్లు పని చేస్తున్నాయన్నారు. సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ కంపెనీ ఏర్పాటుద్వారా జి.పి.యస్ విధానం ద్వారా మత్స్య సంపద కనుగొనవచ్చున్నారు. అంతే కాకుండా విపత్తుల సమయంలో తప్పి పోయిన మత్స్యకారులను రక్షించుకొనే అవకశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తొలుత మత్స్య శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హార్బరు విశేషాలను తెలియచేసారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు బల్లి కళ్యాణ చక్రవర్తి, రాం గోపాల రెడ్డి, షిప్ యార్డ్ చైర్మన్ సత్య, డిప్యూటి మేయర్ రూప్ కుమార్ యాదవ్, కోటం రెడ్డి గిరిధర్ రెడ్డి, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి అండగా ఉంటున్నాం

దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

సంగం మార్చి 18 ప్రభాతవార్త ఇచ్చిన మాటను నిలబెట్టుకొని ,అన్నదాతలకు ఏడాదికి 20 వేలు చెప్పినట్టు ఇస్తు, ప్రతి కుటుంబానికి అండగా ఉంటు న్నామని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలో రైతన్న మీకోసం ,మీ భూమి మీ హక్కు కార్యక్రమాల్లో పాల్గొన్న సందర్భంగా మొదట పార్టీ జెండాను ఎగుర వేశారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతు అన్నారెడ్డిపాళెం గ్రామంలో 1.68 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంబోత్సవాలు చేసుకున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం నకిలీ పాసు పుస్తకాలు పంపిణీ చేస్తే కూటమి ప్రభుత్వం హయాంలో రాజముద్రతో క్యూఆర్ కోడు వుండే పాసు పుస్తకాలు పంపిణీ చేసిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ హామిలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొని వచ్చాయని చెప్పారు. జిల్లాలో 404 రైతు సేవా కేంద్రాల పరిధిలో 161 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామిని నిలబెట్టుకుందని అన్నారు. గ్రామంలో 36 లక్షలతో గ్రామ హెల్త్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 31 లక్షల అంతర్గత పైపు లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. పల్లిపాళెంలో వినాయకస్వామి ఆలయ ప్రహరీగోడ నిర్మాణానికి 5 లక్షలతో భూమి పూజ నిర్వహించారు.8.5 లక్షలతో నిర్మించిన కల్వర్ట్‌ను ప్రారంభించారు. గ్రామ సచివాలయం వద్ద 9 లక్షల సిసిరోడ్డును ప్రారంభించగా అరుంధతీయవాడలో మరో 9 లక్షలు సిసిరోడ్డుకు కూడా ప్రారంబోత్సవం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉగాదికి ఆలయాలన్ని శోభాయమానంగా ఉగాది వేడుకలు జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. శ్రీవాణి ట్రస్టు నిధులతో 5 వేలకు పైగా ఆలయాలను రాష్ట్ర వ్యాప్తంగా నూతనంగా నిర్మిస్తున్నట్లు చెప్పారు. ప్రజలందరు ఆధ్యాత్మిక భావనతో భగవత్ సాన్నిద్యంలో ఆనందంగా గడిపేలా ఆలయాలను తీర్చిదిద్దినట్లు తెలిపారు. గ్రామానికి విచ్చేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి, కిమ్స్ హాస్పటల్ డైరక్టర్ తాళ్లూరు గిరినాయుడుకి నాయకులు మొట్ట విజయకృష్ణారెడ్డి, దువ్వూరు సహకార సంఘం ప్రెసిడెంట్ బండా హరికిషోర్‌రెడ్డి,పొనకా హజరత్‌రెడ్డి తదితరులు ఘన స్వాగతం పలికారు.ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి,ఆత్మకూరు ఆర్‌డిఒ పావనీ, ఎడిఎ అనిత,తహసీల్దారు సోమ్లానాయక్, ఎంపిడిఒ షాలెట్, మండల పార్టీ అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి, సంగం సహకార సంఘం ప్రెసిడెంట్ గుండ్ల శ్రీనివాస్‌యాదవ్,నీటి సంఘం అధ్యక్షులు సూరా శ్రీనివాసులురెడ్డి, వెంగారెడ్డిపాళెం సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి, మక్తాపురం నాయకులు మోహన్‌రెడ్డి, అన్నారెడ్డిపాళెం యూత్ నాని,చరణ్, చవ్వల రమేష్,సతీష్, జనసేన నాయకులు పూసాల శ్రీధర్, డేగల నిరంజన్, నాగిశెట్టి శ్రీనివాసులు,బాను , జెండాదిబ్బ నాయకులు కంచర్ల నారాయణనాయుడు, పర్వతాల వెంకటరత్నం, మండల తెలుగుయువత నాయకులు పెంచలయ్య, జబ్బార్, కంచర్ల నరేష్ చౌదరి, మర్రిపాడు నాయకులు జనార్దన్‌రెడ్డి,శ్రీహరిరెడ్డి, ఆత్మకూరు మార్కెటింగ్ చైర్మన్ జనార్దన్‌నాయుడు, డైరక్టర్ ఉక్కాల శ్రీనివాసులు పంచాయితీరాజ్ డిఇ సుధాకర్‌రెడ్డి, పంచాయితీరాజ్ ఏఇ మల్లికార్జున, ట్రాన్స్ ఏడి సతీష్, ట్రాన్స్‌కో ఏఇ మన్మదరావు, అగ్రి కల్చర్ ఏఇ శశిదర్, పలువురు నాయకులు కార్యకర్త లు పాల్గొన్నారు.

జాబ్ మేళాతో ఉద్యోగ అవకాశాల కల్పన

ఎమ్మెల్యే సోమిరెడ్డి

మనుబోలు మార్చి 17 ప్రభాతవార్త జాబ్‌మేళాతో 1075 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. ఆయన మనుబోలు సిఆర్ఆర్ కళ్యాణ మండపంలో మంగళవారం జాబ్ మేళాను ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకు నాలుగు జాబ్ మేళాలను విజయవంతంగా నిర్వహించామన్నారు. మనుబోలులో నిర్వహించు జాబ్ మేళాకి 16 కంపెనీలు వచ్చాయన్నారు. ప్రతి ఒక్కరికి ఉపాదీ కల్పించేలా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. మనుబోలులో రెండు వేల కోట్ల రూపాయాలతో పరిశ్రమలు స్థాపనకు పారిశ్రామిక వేత్తల ముందుకు వచ్చారని ఇందుకోసం మండలంలో 240 ఎకరాలు భూమిని పరిశీలించారన్నారు. ఈకార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, మండలాధ్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య, మస్తాన్ నాయుడు,మధునాయుడు, పచ్చిపాల రామిరెడ్డి చేరెడ్డి పద్మనాభరెడ్డి ,సాని వెంకటరమణయ్య, శివుడు రాజాగౌడ్, దండు చంద్రశేఖర్‌రెడ్డి,కలికి రమేష్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డిఎస్‌డివో అబ్దుల్ ఖయ్యూం జెడిఎం హైమావతి,ఎంపిడిఒ జలజాక్షితదితరులు పాల్గొన్నారు.

కోవూరులో 600 బస్తాలు రేషన్ బియ్యం సీజ్

- ముగ్గురిపై కేసు నమోదు - వాహనం సీజ్

కోవూరు, మార్చి 17, ప్రభాతవార్త : పౌర సరఫరాల సంస్థ ద్వారా నిరుపేదలకు అందాల్సిన బియ్యం కొందరు మిల్లర్లు అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో పేదలకు అందాల్సిన బియ్యం పక్కదారి పడుతోంది. ఈ నేపథ్యంలో మంగళవారం కోవూరు సమీపంలోని జాతీయ రహదారి భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో కావలి నుంచి చెన్నైకు మినీ కంటైనర్‌లో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యంను విజిలెన్స్ పౌరసరఫరాల అధికారులు పట్టుకున్నారు. కావలిలోని మాలకొండస్వామి రైస్ ట్రేడర్స్ నుంచి 600 బస్తాల రేషన్ బియ్యాన్ని ఆపిల్ బ్రాండ్‌తో ముద్రించిన ప్లాస్టిక్ సంచులలో రీ సైక్లింగ్ చేసి తరలిస్తున్నారు. రాబడిన సమాచారం మేరకు విజిలెన్స్ అధికారులు, జిల్లా పౌర సరఫరాల అధికారులు కోవూరులోని జాతీయ రహదారి వద్ద నుంచి జేకే ఫిల్లింగ్ స్టేషన్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ నేపథ్యంలో కావలి నుంచి చెన్నై వైపు వెళ్తున్న టీఎన్ 03 ఏపీ 4000 నెంబర్ గల మినీ కంటైనర్‌ను ఆపి తనిఖీ చేశారు. ఇందులో ఆపిల్ బ్రాండ్‌తో ముద్రించిన 600 బస్తాల బియ్యం ఉంది. దీంతో సివిల్ సప్లయిస్ జిల్లా అధికారిణి లీలారాణి, విజిలెన్స్ సీఐ నర్సింహారావులు బియ్యాన్ని తనిఖీ చేయగా.. ఈ తనిఖీల్లో అవి రేషన్ బియ్యం అని నిర్ధారణ అయింది. దీంతో గుర్తించిన ఈ 600 బస్తాల బియ్యాన్ని లారీతో పాటు సీజ్ చేసి కోవూరులోని ఇనమడుగులో ఉన్న ఎంఎల్ఎస్ గోదాముకు తరలించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ సీఐ మాట్లాడుతూ స్వాధీనం చేసుకున్న బియ్యం విలువ సుమారు 7.50 లక్షలు ఉంటుందని, దీంతో పాటు లారీ విలువ 10 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారన్నారు. ఈ అక్రమ రవాణాకు సంబంధించి కావలిలోని శ్రీ మాలకొండస్వామి రైస్ ట్రేడర్స్ యాజమాని కె. మాధవరెడ్డి, లారీ యజమాని పి. యోగానంద్, డ్రైవర్ సి. ముత్తయ్యలపై కేసు నమోదు చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఎక్కడైనా రేషన్ బియ్యం అక్రమంగా రవాణా అవుతుంటే తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈదాడుల్లో ఏఎస్‌వో పుల్లయ్య, విజిలెన్స్ తహసీల్దార్ కృష్ణప్రసాద్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ బాలకోటమ్మ, తదితరులు ఉన్నారు.

తిరుపతి లో మహిళలపై దాడికి నిరసనగా

నెల్లూరులో మెరుపు ధర్నా

నెల్లూరు, మార్చి 17, ప్రభాతవార్త : నెల్లూరు నగరంలో టీటీడి చైర్మన్ బి ఆర్ నాయుడు రాసలీలల విషయంలో రాజీనామా చేయాలంటూ తిరుపతి లో శాంతియుతంగా నిరసన తెలియజేసిన మహిళలపై దాడి చేయడంతో పాటు అక్రమ కేసులు బనాయించడంతో నెల్లూరు నగరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మహనీయుడు బిఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి, నివాళులర్పించి, అంబేద్కర్ కూడలి వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు కార్యకర్తలతో కలిసి భారీ ధర్నా నిర్వహించారు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న శాసనమండలి సభ్యులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇన్చార్జి ఆనం విజయకుమార్ రెడ్డి , మహిళా నేతలు, స్థానిక నాయకులు, తదితరులు రాసలీల బిఆర్ నాయుడు తిరుమల ప్రతిష్టకు భంగం కలిగించారంటూ మండి పడడంతో పాటు వెంటనే రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశారు. బి ఆర్ నాయుడు లాంటి అనైతిక కార్యక్రమాలకు పాల్పడే వ్యక్తిని పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానానికి చైర్మన్ గా నియమించడం రాసలీలలు బయటపడిన తర్వాత కూడా కొనసాగించడం చూస్తుంటే చంద్రబాబుకు ఏడుకొండలవాడంటే భయము, భక్తి, రెండు లేవని అర్థమవుతుంది బి ఆర్ నాయుడు గద్దె దిగే వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేసిన నేతలు ఒక్క పిలుపుతో ధర్నా కార్యక్రమానికి వెంటనే స్పందించి భారీగా తరలివచ్చిన మహిళలకు, స్థానిక నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేసిన జిల్లా అధ్యక్షులు కాకాణి

కండలేరులో 49.230 టీయంసీల నీటిమట్టం

రాపూరు, మార్చి 17, ప్రభాతవార్త : మండలంలోని కండలేరు జలాశయంలో మంగళవారం ఉదయానికి 49.230 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఎఇ అనీల్ కుమార్ తెలిపారు. జలాశయం నుండి హైలెవల్ కెనాల్ ద్వారా 255 క్యూసెక్కులు, లోలెవల్ స్లూయిస్ ద్వారా 200 క్యూసెక్కులు,కండలేరు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 2190 క్యూసెక్కుల చోప్పున మొత్తం 2645 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

సాయి దార్బర్‌లో ఉగాది, శ్రీరామనవమి మహోత్సవాలు

నెల్లూరు, మార్చి17 ప్రభాతవార్త-విద్య నగరంలోని స్థానిక పద్మావతి నగర్‌లోని సాయి దర్బార్(అద్దాల సాయిబాబ మందిరం)లో నేటి నుండి ఉగాది,శ్రీ రామ నవమి మహోత్స వాలను ఘనంగా నిర్వ హించను న్నా మని సాయిదర్బార్ నిర్వాహకులు మధు సాయి తెలిపారు. మంగళవారం స్థానిక ఆలయంలో ఉత్స వాల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నేటి నుండి 7 రోజుల పాటూ ఓం సా యి శ్రీ సాయి జయజయ సాయి నామ సంకీర్తనను విరామం లేకుండా ఆరాధించటం జరుగుతుందన్నారు. ఈ పారాయణం ప్రారం భోత్స వం సందర్భంగా అఖండ జ్యోతి ప్రజ్వలన గావిచనున్నామన్నారు. అలాగే ఉగాదిరోజు ప్రత్యేక పూ జలు చేయనున్నామన్నారు. 26వ తేదీ గురువారం నేత్ర పర్వంగాస్వామి వారి కళ్యాణం, మద్యాహ్నం 3500మంది అన్న ప్రసాద వితరణ చేపట్టనున్నామన్నారు. 27న సాయి సచ్చరితం గ్రంద పఠనంచేప డాతామన్నారు.భక్తులు అందరూ పాల్గొని స్వామివారిని దర్శించి తరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్ర మంలో ఆలయ గౌరవ సలహాదారులు పాబోలు రామసుబ్బయ్య , సాయిభక్తమండలి సభ్యులు పాల్గొన్నారు.

వాహన దారుల బద్రతపై ప్రజలకు మకలిగిరి సిఐ అవగాహన

కలిగిరి, మార్చి17, ప్రభాతవార్త; వాహనాలు నడిపే విషయంలో వాహన దారులు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే పెద్ద ప్రమాదాలే జరుగుతాయన కలిగిరి సర్కిల్ ఇనస్పెక్టర్ వెంకట నారాయణ తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నఈ తరుణంలో సిఐ,యస్ఐ, పోలీస్ శిబ్బందికలిగిరి మండలంలోని చిన్న అన్నలూ రులో మంగళవారం వాహనదారులో పమావేశమ్మై నా రు. ఈసందర్బంగా సిఐ మాట్లాడుతూ వాహన దారులు తమ వాహనాలను నడిపే సమయంలో తగు జాగ్ర త్తలు తప్పని సరిగా గుర్తు పెట్టుకోవాలన్నారు. ముఖ్యంగా ద్విచక్రవాహనదారులు ఈ విషయాలను తప్పన సరిగా పాటించాలన్నారు. లేదంటే పెద్ద ప్రమాదాలే సంభవిస్తాయన్నారు. వాహనాలను నడిపేముందు ఒకసారి మీకుటుంబాలను మనస్పులో తలుసుకొని ప్రయాణం చేయాలన్నారు.లేదంటే ప్రమాదాలు సంభవించి ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ప్రయా ణంలో తప్పని సరిగా హెల్మట్ దరించాలన్నారు. ప్రతి ఒక్క వాహన దారుడూ తప్పని సరిగా లైసెన్సు పొం దవలసి ఉంటుందన్నారు. రోడ్డు బద్రతా నియమాలు పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో యస్ఐ ఉమాశంకర్ యపోలీస్ శిబ్బంది పాల్గొన్నారు.

కలిగిరిలో రైతన్నా నీకోసం కరపత్రాల పంపిణీ

కలిగిరి, మార్చి17, ప్రభాతవార్త; కలిగిరి మండల వ్యవసాయాధికారులు ప్రజలు, రైతులు, నాయకుల సమక్షంలో రైతన్నా;నీకోసం అనే కార్యమానికి సంభందించి కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని చేశారు. మంగళవారం కలిగిరి మండల వ్యవసాయ కార్యాలయం సెంటరులో ఎడిఏ శేషగిరిరవుఆద్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పూసల వెంగపనాయుడు ముక్యఅతిదిగా పాల్గొనగా ఈకార్యక్రమం చేపట్టారు.సందర్బంగా మండల వ్యవసాయాధికారి జాహీర్ మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆలోచనల్లో రైతన్న కోసం మెదిలిన ఈ రైతన్నా! మీకోసం కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరమైనదన్నారు.మన ప్రభుత్వం తలపెట్టిన స్వర్ణాంద్ర 2047లక్ష్యంగా మన ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు.ఇందులో నీటి బద్రత,డిమాండ్ ఆదారిత పంటలు, వ్యవసాయంలో నూతన టెక్నాలజీ వినియోగం తదితర అంశాలపై మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఇఒ చిరంజీవి,విఎఎ నిఖిత,మరియు రైతులుపాల్గొన్నారు.

అనుమతులు లేని పాఠశాలలపై ఉన్నతాదికారులు చర్యలు తీసుకోవాలి

కలిగిరి, మార్చి17, ప్రభాతవార్త; మండల కేంద్రమైన కలిగిరిలో 8,9,10 తరగతులుసంభందించి అనుమతులు లేకుండా క్లాసులు నడుపుతున్న విద్యాసంస్థలపై అధికా రులు వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యార్ది సంఘాలు డిమాండ్ చేస్తూ కలిగిరి మండల విధ్యాశాఖాధికారి గోళ్ల సురేష్‌కు మంగళవారం వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూకలిగిరి మండలంలో కొన్ని విద్యాసంస్థలు కేవలం 7వ తరగతి వరకు మాత్రమే ప్రభుత్వం నుండి అనుమతులు తెచ్చుకొని ప్రభుత్వ నిభందనలకు విరుద్దంగా 8,9,10వ తరగతులు నిర్వహిస్తున్నారన్నారు.క్లాసురూముల్లో తగిన వసతులు లేవని,ల్యాబ్ సౌకర్యాలు, అర్హతలు కలిగిన ఉపాధ్యాయులు లేకుండానే అధిక ఫీజులు వసూలు చేస్తూ విధ్యార్దుల భవిష్యత్తులతో ఆడు కుంటున్నారన్నారు.అదేవిదంగా తల్లింద్రులుకూడా తమ బిడ్డలని పాఠశాలలకు పంపేముందుసదరు పాఠశాల పరిస్తితులు తెలుసుకొని చేర్పించాలన్నారు ప్రభుత్వం నుండి అనుమతులు లేకుండానేపిఆర్ఓలమోసపూరిత మాటలు, అందమైన బిల్డింగులు చూసి మోసపోవద్దన్నారు.8,9,10తరగతులకు అనుమతులు లేని పాఠశాలలను గుర్తించి సంభందిత అధికారులు వెంటనే ఆయా పాఠశాలలపై తగు చర్యలు తీసుకోవాలని యంఇఒని డిమాండ్ చేశారు.ఐక్య విధ్యార్ది సంఘాలు ఆద్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలోఐయస్ ఎఫ్,డియస్ఎఫ్, ఎపివిధ్యా సఘాగాల నాయకులు పిఎస్ ఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శి లెనిన్,డియస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్ర,ఎపి విధ్యార్ధ జెఎసి నాయకులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలు మరువలేనివి

కావలి, మార్చి 17 ప్రభాతవార్త : అమ రజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలు మరువ లేనివని ఆయన ఆశయాలను ప్రతి ఒక్క రూ కొనసాగించాలని మండల ఆర్యవైశ్య నేతలు తెలిపారు. అరమజీవి శ్రీపొట్టి రాములు 125వ జయంతి సందర్బంగా ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటపర్తి రమేష్‌ఆద్వర్యంలో ప్రొపెసర్ మేముల సునీల్ అధ్యక్షతన ఆర్యవైశ్య నేతలు శ్రీపోటి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్య నేతలు మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహరదీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు జయంతి సందర్బంగా నివాళులర్పించడం గర్వంగా ఉందన్నారు. శ్రీపొట్టి శ్రీరాములు విగ్రహానికి అమరావతిలో ఏర్పాటు చేసిన సిఎం నారాచంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి నారాలోకేష్‌లకు ఆర్యవైశ్య సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య నేతల అమర వేదగిరి సుబ్బరాయుడుగుప్త, తిరువీది ప్రసాద్, ఒరుగంటి సురేష్, బలసా ప్రసాద్, వంశీ, గోపిచంద్, దేవి, రాజా, కేపిఆర్ రమేష్ తదితర ఆర్యవైశ్య నేతలు పాల్గొన్నారు.

తొలి ప్రయత్నంలోనే రవి స్కూల్ విజయం



వింజమూరు, మార్చి 17, ప్రభాతవార్త వింజమూరులోని రవి ఇంగ్లీషన మీడి యం స్కూల్ విద్యార్ధులు 2025-26 విద్యాసంవత్సరానికి నవోదయ ఫలితా లలో విద్యార్ధులు అద్భుత ప్రతిభ కనప రిచారు. మంగళవారం విడుదలైన ఈ ఫలితాలలో ఐదుగురు విద్యార్ధులు సత్తా చాటారని పాఠశాల కరస్పాండెంట్ జి.శ్రీనివాసులు ప్రధానోపాధ్యాయులు ఎస్.మహేష్ తెలిపారు. ఈ ఏడాది నుంచి పాఠశాలలో నవోదయ కోచింగ్ క్లాస్‌లను ప్రారంభించామని తొలి ప్రయత్నంలోనే తమ విద్యార్ధులు విజయం సాధించడం ఎంతో సంతోషించదగిన విషయమన్నారు. పాఠశాలలోని 15 మంది విద్యార్ధులకు కోచింగ్ అందించగా వారిలో జ్ఞాన దీపిక, టి.రితిక, పి.ధీరజ్, శ్యామ్, ఎం.దోలనాథ్ ఐదుగురు విద్యార్ధులు అత్యుత్తమ ఫలితాలు సాధించి నవోదయ సీట్లు దక్కించుకున్నారన్నారు. అలాగే తమ పాఠశాల విద్యార్ధులు ప్రతిభ కనపరిచేందుకు కృషి చేసిన ఉపాధ్యాయుడు సురేష్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్ధులకు శిక్షణలో ఉపాధ్యాయుల కృషి విద్యార్ధుల పట్టుదల వల్లే ఈ విజయం సాధ్యమైందని వారు కొనియాడారు.

సుస్థిర అభివృద్ధిపై శిక్షణ



వింజమూరు, మార్చి 17, ప్రభాతవార్త వింజమూరులోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన గ్రామాల సుస్థిర అభివృద్ధిపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2030 మార్చి నాటికి గ్రామాలు సుస్థిర అభివృద్ధి వైపు ఉండే విధంగా ప్రణాళికలు రూపొందించిందని ఆయన తెలియజేశారు. సుస్థిర అభివృద్ధిలో భాగంగా ప్రస్తుత, భవిష్యత్తు తరాలు అవసరాలను తీర్చే విధంగా గ్రామాలలో ఉపాధి అవకాశాలు మెరుగుపరుచట, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్, ఇందిరా క్రాంతి పథకాల ద్వారా ఉపాధి కల్పించినప్పుడే గ్రామాలు అభివృద్ది దిశగా ముందుంటాయన్నారు. పేదరికం నిర్మూలించడం, ఆకలి బాధలను నియంత్రించి మంచి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించడం, ఆరోగ్య సంరక్షణ, జీవన ప్రమాణాలు పెంపొందించడం వలన గ్రామాలు సుస్థిర అభివృద్ధి వైపు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. డిప్యూటీ ఎంపీడీవో రామారావు, సచివాలయ సిబ్బంది, వెలుగు సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూర్ బాషాలకు ప్రాధాన్యత కల్పించండి

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 17, ప్రభాతవార్త నూరు భాషాలకు ప్రాధాన్యత కల్పించాలని బి.సి భవనంలో నూర్ బాషాలకు ఒక ఫ్లోర్ కేటాయిం చాలని, బిసిలుగా తమ కులస్తులకు అధిక ప్రాధా న్యత ఇవ్వాలని నూర్ బాషా సంక్షేమ సంఘం షేక్ కాలేషాకోరారు. మంగళవారం కలెక్టర్ కా ర్యాల యంలో జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లును కలిసి వివిధ సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్‌కు శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు.

మడపల్లిలో రైతన్న మీకోసం వారోత్సవాలు

చేజర్ల మార్చి 17 ప్రభాతవార్త చేజర్ల మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం రైతన్న మీకోసం కా ర్యక్రమం గ్రామ వ్యవసాయ సహాయకులు ఆద్వర్యంలో నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయశాఖ అధికారులు హిమ బిందు తెలిపారు. ఈ సందర్భంగా మడపల్లి చేజర్ల గ్రామాలలో జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి హిమబిందు పాల్గొన్నారు. ఏటూరులో జరిగిన కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొని 32 రకాల విత్త నాలను విత్తుకున్న ఎడల నేలయొక్క సత్తువను తేమశాతాన్ని కాపాడుకోవచ్చునని వివరించారు. రాష్ట్ర ము ఖ్యమంత్రి సందేశంతో కూడిన కరపత్రాలను రైతుల ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథ కాల గురించి వివరించడం జరిగింది. ఈకార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు.

తాగునీటి కొళాయి బకాయిలు కట్టాలి

నెల్లూరు కార్పోరేషన్, మార్చి 17 ప్రభాతవార్త : నగరపాలక సంస్థ కమిషనర్ వైట.నందన్ పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 41వ డివిజన్ మనుమసిద్ధి నగర్ ప్రాంతంలో అధికారులతో కలసి మంగళవారం పర్యటించారు. తాగునీటి కొళాయి కనెక్షన్ ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పన్నులు చెల్లించాలని స్థానికులకు కమిషనర్ వివరించారు. ఆస్థి పన్నులను కూడా తప్పనిసరిగా చెల్లించేలా ప్రజలం దరికీ అవగాహన కల్పించాలని అధికారులను కమిషనర్ సూచించారు. పట్టణ ప్రణాళిక విభాగం అను మతులు తీసుకొన్న తరువాత ప్రతి ఒక్క భవనాన్ని నిర్మించాలని లేనిపక్షంలో నిర్మాణాలను ఆపివేస్తామని కమిషనర్ హెచ్చరించారు. కాలువల్లో చెత్త వేయకుండా సంస్థ వాహనములకు మాత్రమే చెత్తను అందిం చాలని ఎక్కడపడితే అక్కడ చెత్త వేయరాదని సూచించారు. స్థానికంగా ఉయ్యాల కావుల వెంబడి అవస రమైన డ్రైను కాలువల నిర్మాణం సిసిరోడ్డు, విద్యుత్ వీధి దీపాలు, తదితర మౌళిక వసతులను కల్పించాలని స్థానికులు తెలిపారు. ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తామని వారికి కమిషనర్ తెలిపారు. ఈకా ర్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం, రెవెన్యూ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

సోమిరెడ్డి చేతులు మీదుగా చీరల పంపీణి నిర్వహించిన టిడిపి అధికార ప్రతినిధి అమీర్ భాషా

మనుబోలు మార్చి 17 ప్రభాతవార్త రంజాన్ సంద ర్భంగా చీరల పంపీణీ కార్యక్రమాన్ని నిర్వహించిన టిడిపి అధికార ప్రతినిధి అమీర్ బాషాకు అల్లా ఆశీస్సులు ఎల్ల వేళలా ఉండాలని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. మనుబోలు మండలం అక్కం పేట గ్రామంలో మంగళవారం షేక్ అమీర్‌బాషా ఆద్వ ర్యంలో రంజాన్ సందర్భంగా 500 మందికి చీరలు,పం చలను సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గిరిజనులు పేదల కోసం తమ ప్రభుత్వం అహర్నిశలు పాటుపడుతుందన్నారు. కంపెనీలకు గ్రామాలకు కాలనీలను దత్తత ఇచ్చి సిఎస్ఆర్ నిధులతో గ్రామంలో అభివృద్ధి చేస్తామన్నారు. ఎఎంసి చైర్మన్‌గాలి రామకృష్ణారెడ్డి, టిడిపి మండల అద్యక్షులు రామకృష్ణయ్య, పెంచల్‌రెడ్డి, ఆంజనేయులు, ఇనుమడుగు వేణుగోపాల్‌రెడ్డి, రవీంద్రరెడ్డి, శివుడు రాజాగౌడ్ శ్రీదర్‌రెడ్డి, సునీల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కావలి వడ్డిపాలెంలో కార్డెన్‌సర్చ్

కావలి, మార్చి 17 ప్రభాతవార్త : కావలి వడ్డిపాలెంలో నాలుగు ప్రధాన వీధుల్లో డిఎస్‌పి పి.శ్రీధర్ ఆధ్వర్యంలో కార్డెన సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని పలు మోటారు వాహనాలు స్వాధీనం చేసుకొన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్‌పి శ్రీదర్ మాట్లాడుతూ ప్రతి ఇంటిముందు సిసి కెమరాలు తప్పనిసరిగా అమర్చుకోవాలని ఎలాంటి దొంగతనాలు జరిగినా నివారణకు తీసుకోవాల్సి న జాగ్రత్తలను తెలిపారు. అపరిచిత వ్యక్తులు మీ ప్రాంతాల్లో తిరుగుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. గంజాయి, మత్తు పదార్థాలను దొరికినా సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐలు ఫిరోజ్, గిరిబాబు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అనధికార లే అవుట్లను క్రమబద్ధీకరించుకొనుటకు గడువు పొడిగింపు

గూడూరు, మార్చి 17, ప్రభాతవార్త గూడూరు పురపాలక సంఘ పరిధిలోని జిఒను రివైజ్ చేస్తూ జిఓఎంఎస్ నెంబర్ 134 మున్సి పల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ 2025 జూన్ 26 తేది జారీ చేస్తూ 2025 జూన్ 30వ తేది వరకు ఉన్న అక్రమ లే అవుట్లను క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని మున్సి పల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. అందులో దూర్జటి నగర్ లోపల (మినిబైపాస్) పక్కన ఉన్న సర్వే నెంబర్ 844 - 2లోని 0.68 సెంట్లు విస్తీర్ణం, సనత్ నగర్ పక్కన ఏరియాలోని సర్వే నెంబర్ 806-ఎ(పి), 808 (పి)లో 0.50 సెంట్లు విస్తీర్ణం, సనత్ నగర్ పక్కన ఏరియాలోని సర్వే నెంబర్ 806 - ఏ(పి)లో 0.35 సెంట్లు విస్తీర్ణం కలిగిన ఐపిఎల్‌పిలను జిఒ నెం 5, ఎంఎ, ఎండి డిపార్ట్మెంట్ జనవరి 11, 2025ను అనుసరించి గూడూరు పురపాలక సంఘ పరిధిలోని అనధికార లే అవుట్స్‌ను ఇన్ ప్రిన్సి పల్ లే అవుట్స్‌గా తయారు చేసి ఆమోదం తెలిన లై అవుట్లను క్రమబద్ధికరించుకోవడానికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే మరో 15 రోజుల్లోపు కార్యాలయ పని వేళల్లో వ్రాత పూర్వకంగా తెలియచేయాలని మున్సి పల్ కమిషనర్ వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేసారు.

ఆత్మకూరులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

ఆత్మకూరు, మార్చి 17, ప్రభాతవార్త : పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోద రులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఉపవాసం 27వ రోజున ఆత్మ కూరు నియోజకవర్గంలోని ముస్లిం సోదరులం దరికీ రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఇఫ్తార్‌విందును మం గళవారం ఏర్పాటు చేశారు. ముస్లిం సోద రులతో కలిసి రహమతీయ మసీదు లో సామూహిక ప్రార్థనల్లో మంత్రి ఆనం పాల్గొని ముస్లిం సోదులను ఆలింగనం చేసుకొని ప్రత్యేక ముం దస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అన్ని సంక్షేమ పథకాల్లోను ముస్లింలకు ప్రాధాన్యత నిస్తు న్నామన్నారు. రంజన్ పర్వదినం సందర్భంగా అందరికి శుభాలు కలగాలని, ప్రపంచ దేశాల్లో శాంతి వాతా వరణం నెలకొనాలని, మనదేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ముస్లిం సోదరులతో కలసి అల్లాను ప్రా ర్థించారు. ఈకార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

టైలరింగ్ ద్వారా మహిళలకు జీవన ఉపాధి : డిఆర్డిప పిడి నాగరాజకుమారి

కొడవలూరు, **మార్చి 17, ప్రభాతవార్త** మండలంలోని వెంకన్నపురం పంచా యతీ డిఆర్డిఏ ఆధ్వర్యంలో రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ సహకారంతో 35 మంది మహిళలకు టైలరింగ్ శిక్షణ కేంద్రం మంగళ వారం ప్రారంభించారు. ఈ కార్యక్ర మానికి డిఆర్డిఏ పిడి నాగరాజకుమారి విచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కష్టాలు ఎదురవుతాయి, కాబట్టి మహిళలు జీవనోపాధి పొందాలంటే టైలరింగ్ శిక్షణ నేర్చుకొని కుటుంబ పోషించుకోవడం సులువుగా వీలవుతుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ కాశయ్య, డిపిఎం ఎల్ హెచ్ మధుసూదన్, ఏపీఎం కృష్ణవేణి, సీసీలు ఖాజా మస్తాన్,సుకన్య, విజయలక్ష్మి , వివోఏలు ప్రభావతి నాగమణి మరియు తిరుమల,అజయ్ కుమార్,ట్రైనింగ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

రేపు వేదగిరి ఉగాది నగరోత్సవం, కళ్యాణం



నెల్లూరు అగ్రికల్చర్ ,మార్చి 17, ప్రభాతవార్త శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని, నరసింహ కొండపై వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారి నెల్లూరు నగరోత్స వం కళ్యాణాన్ని వేడుకగా న్విహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ ఈవో గోపికృష్ణ తెలియజేశారు. మంగళవారం ఆయన ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడుతూ ప్రతి ఏడాది మాదిరి ఈ సంవత్స రం కూడా స్వామి అమ్మవార్ల ఉగాది ఉత్స వాన్ని వేడుకగా నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఉగాది నాడైన గురువారం వేకువన 3గంటలకు స్వామివారి ఉభ య నాంచారులతో పల్లకిలో బయలుదేరి నెల్లూరులోని మూలపేట విడిది మండపానికి చేరుకుంటారని తెలిపారు. అక్కడ ఉదయం 8గంటలకు స్వామివారి ఉత్స వం మొదలై 12గంటలకు శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి సన్నిధికి చేరుకుని వేంచేస్తారని వెల్లడించారు. రంగనాథ స్వామి వారి విడిది మండపంలో సాయంత్రం 5గంటలకు పంచామృత అభిషేకం నిర్వహించడం జరుగు తుందన్నారు. అనంతరం సాయంత్రం 6గంటలకు స్వావారి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని వివరించారు. రాత్రి 8గంటలకు మూలపేట ఉత్స వంలో ఉగాది ఉత్స వాలు ముగిసి, స్వామి అమ్మవార్లు తిరిగి వేదగిరికి చేరుకుంటారని వెల్లడించారు. ఈ ఉత్స వాలకు ఉభయకర్తలుగా దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి, పద్మజ, దొడ్డంరెడ్డి సుమంత్‌రెడ్డి, అనూష, దొడ్డంరెడ్డి సుహాంత్, దొడ్డంరెడ్డి సుజిత్‌రెడ్డి, ఉభయకర్తలుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులై తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

వీపీఆర్ రంజాన్ తోఫా పంపిణీ

ఉదయగిరి, మార్చి 17, ప్రభాతవార్త పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తన వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా రంజాన్ తోఫాలు మంగళవారం పంపిణీ చేశారు. ఉదయగిరి సీతా రామపురం మండలాలలో ఉన్న మసీదులు అ న్నింటికి 160 తోఫా కిట్లను ఆయన అందజే శారు. మసీదుల్లో పని చేసే ఇమామ్‌లకు మౌజన్‌లకు ఏర్పాటు చేశారు. దానధర్మాలకు ప్రతీకగా సర్వ మానవాళి సంక్షేమం కోసం సందేశాన్ని ఇచ్చే రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉదయగిరి సీతారాంపురం ముస్లిం సోదరులకు ముందస్తు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మత పెద్దలు స్థానిక నాయకులు తోఫా పంపిణీ కార్యక్రమం చేపట్టారు.

వింజమూరు భవిత కేంద్రాన్ని సందర్శించిన ఏఎస్‌పీ డైరక్టర్

వింజమూరు, మార్చి 17, ప్రభాతవార్త మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవ రణలో ఉన్న ఆటిజం, భవిత కేంద్రాలను మంగళవారం రాష్ట్ర, జిల్లా స్థాయి విద్యాశాఖ అది కారులు సందర్శిం చారు. అడిషనల్ స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ రవీంద్రనాథ్‌రెడ్డి, జిల్లా అడిష నల్ ప్రాజె క్టు కో ఆర్డినేటర్ వెంకట సుబ్బయ్యతో కలిసి ఈ కేంద్రాల్లో అందుతున్న సేవలను క్షేత్ర స్థాయిలో పరిశీ లించారు. తొలుత ఆటిజం సెంటర్‌ను సందర్శించిన అధికారులు, అక్కడ జరుగుతున్న నిర్మాణ, అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. పనుల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే పిల్లలకు మరింత సౌకర్య వంతంగా ఉండేలా పలు సాంకేతిక సూచనలు చేశారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం నిర్మిస్తున్న ఈ కేంద్రం త్వరగా అందుబాటులోకి రావాలని ఆదేశించారు. అనంతరం భవిత కేంద్రాన్ని సందర్శించి అక్కడ విద్యనభ్యసిస్తున్న పిల్లలతో అధికారులు కొద్దిసేపు ముచ్చటించారు. పిల్లల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐఈఆర్టీలకు దిశానిర్దేశం చేస్తూ,కేవలం కేంద్రానికే పరిమితం కాకుండా, ఈ పిల్లలను సాధారణ పాఠశాలల్లో చేర్పించి అందరితో పాటు విద్యనభ్యసించేలా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. భవిత కేంద్రం పనితీరు, నిర్వహిస్తున్న రికార్డులపై అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండలవిద్యాశాఖాధికారులు పోలుబోయిన రమేష్, మధుసూదన్‌రెడ్డి, పాఠశాల ప్రధానో పాధ్యాయులు మాలకొండయ్య, ఐఈఆర్టీలు పాఠశాల ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిడిముసలిలో భక్తిశ్రద్ధలతో మాస శివరాత్రి వేడుకలు

ఇందుకూరుపేట, మార్చి 17, ప్రభాతవార్త మండల పరిధిలోని నిడిముసలి గ్రామంలో వెలసి ఉన్న సుప్రసిద్ద దక్షిణామూర్తి నారా యణస్వామి దేవస్థానం మంగళవారం ఆ ధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. మాస శివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తిపా రవశ్యంలో అభిషేకాలుః ఈ పవిత్ర వేడుకకు ఉభయకర్తలుగా వ్యవహరించిన మంగళపూడి సుధాకర్‌రెడ్డి- గిరిజ దంపతులు, మంగళపూడి రామ్‌రెడ్డి- రాజేశ్వరి దంపతుల ఆధ్వర్యంలో కార్యక్రమం శాస్త్రోక్తంగా ప్రా రంభమైంది. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య సుబ్రహ్మణ్య స్వామివారి విగ్రహాలకు ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. సుమారు వందలాది లీటర్లపాలు, పంచామృ తాలతో స్వామివారిని అభిషేకించి, అనంతరం విశేష పుష్పాలంకరణ గావించారు. మంగళవాయిద్యాల మోరు, భక్తుల నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

ఆధ్యాత్మిక ప్రసంగంః చక్రధర్ స్వామి సందేశం ఈ సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త చక్రధర్ స్వామి భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ మాస శివరాత్రి రోజున శివ స్వరూపుడైన సుబ్ర హ్మణ్య స్వామిని ఆరాధించడం వల్ల అజ్ఞానం తొలగి, జ్ఞానోదయం కలుగుతుంది. భక్తితో చేసే ఇటువంటి పాలాభిషేకాలు కేవలం విగ్రహాలకు చేసేవి కావు, అవి మన మనస్సులను నిర్మలం చేసే ప్రక్రియలు. నిడిము సలి క్షేత్రంలో దక్షిణామూర్తి, నారాయణస్వామి కొలువై ఉండటం గ్రామస్తులందరికి రక్షాకవచం వంటిది అని పేర్కొన్నారు. ధర్మ ప్రచారంలో భాగంగా యువత ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని ఆయన పిలుపునిచ్చారు.

తరలివచ్చిన భక్తజనంః ఉదయం నుంచే భక్తులు ఆలయానికి పోటెత్తారు. ఉభయ కర్తలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం వచ్చిన భక్తులందరికి తీర్థ ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. భక్తి భావంతో నిండిన ఈ వేడుక గ్రామంలో ఒక పండుగ వాతావరణాన్ని నెలకొల్పింది.

ఆత్మకూరు మున్సిపాల్టీని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతాం
- రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి "ఆనం"



ఆత్మకూరు , మార్చి 17, ప్రభాతవార్త : ఆత్మకూరు మున్సి పాల్టీని నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతామని అందుకు అన్ని రకాల ప్రత్యేక శ్రద్ధతో కృసి చేస్తామని, అందరి సమిష్టి సహకారం అవసరమని రాష్ట్రదేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొ న్నారు. మంగళవారం ఆత్మకూరు మున్సి పల్ కార్యాలయంలో తుది కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి మం త్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మున్సి పల్ చైర్‌పర్స న్, వైస్‌చైర్మెన్లు, కౌన్సి లర్ల పదవి గడువు ముగియడంతో చివరి సమావేశం నిర్వహించి 32 గదుల అద్దె నిర్ధారణ, నాలుగు కోట్లతో నిర్మిచనున్న సిమెంటు రోడ్లు, సైడు కాలువల నిర్మాణాలకు కౌన్సి ల్ ఆమోదం తెలిపారు. మాట్లాడుతూ ఐదేళ్లపాటు సేవలందించిన మున్సి పల్ చైర్‌పర్స న్ , వైస్ చైర్మె న్లు , కౌన్సి లర్లుకు వీడ్కోలు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా జీవితంలో కొనసాగాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి తమవంతుగా సహకరించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఐదేళ్ళకు ఒకసారి ఎన్నికలు జరగ డం, ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక కావడం, గడువు ముగిశాక వైదొలగడం ఆనవాయితీగా సాగుతుందన్నారు. గతంలో తాను రాష్ట్ర మంత్రిగా ఆత్మకూరు శాసనసభ్యులుగా ఉన్న సమయంలో ఆత్మకూరును మున్సిపా ల్టీగా అప్‌గ్రేడ్ చేయించానని, డ్రైనేజీలు, తాగునీరు, ప్రభుత్వ ఆసుపత్రి , బైపాస్‌రోడ్డు, నాలుగులైన్ల రహ దారి సెంట్రల్ లైటింగ్, డివైడర్లు తధితర అభివృద్ధి సాధించామన్నారు. రెండేళ్ళుగా శాసనసభ్యునిగా, రాష్ట్ర మంత్రిగా ప్రభుత్వం ద్వారా ఆత్మకూరు అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. దాదాపు 50కోట్ల రూపాయల నిధు లతో ఆత్మకూరు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నారు. ఆతకూరు బైపాస్ రోడ్డు విస్తరణ, నగరవనం, స్టేడియం, సిమెంటు రోడ్ల నిర్మాణం, సైడ్ కాలువల నిర్మాణంం తదితర పనులు జరుగుతున్నాయన్నారు. ఆత్మకూరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు మరిన్ని ప్రణాళికలను సిద్ధం చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల నుండి నిధులు సాధించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నామన్నారు. పదవీకాలం ముగుస్తున్న సంద ర్భంగా ఆత్మకూరు చైర్‌పర్సన్ గోపవరం వెంకటరమణమ్మ, వైస్ చైర్మెన్‌లు డాక్టర్ కోదూరు శ్రావణ్‌కుమా ర్‌రెడ్డి,సర్దార్, కౌన్సి లర్లుకొప్పోలు రమాదేవి, దగ్గుబాటిశివకోటారెడ్డి, పొడమేకల పెంచలయ్య యాదవ్, గందళ్ళ వేణు, పుచ్చలపల్లి రాధిక, షేక్ మహబూబ్‌బాషా సూరా భాస్కర్‌రెడ్డి, మొలబంటి రాజశేఖర్, గౌస్ బాషా, మాదాల శ్రీనివాసులు నాయుడు, చెరుకూరు కామాక్షయ్యనాయుడు, టి.తిరుపతమ్మ, జి.సంధ్య, తుమ్మల త్రివేణి, సయ్యద్‌నౌ షాద్‌బేగం,దిల్షాద్ బేగంలను మంత్రిఆనం శాలువాలు, బొకేలు,నూతన దుస్తుల తో ఘనంగా సన్మానించా రు.మున్సి పాల్టీ తరపున కమీషనర్ సి.గంగా ప్ర సాద్ ఆధ్వర్యంలో చైర్‌ప ర్సన్, వైస్‌చైర్మెన్లు, కౌన్సి లర్లను ఘనంగాసన్మానించారు. పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మ ల చంద్రా రెడ్డి, టిడిపి నాయకుడు తాళ్ళూరు గిరినాయుడు, రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, మండలాధ్యక్షు డు కేతా వేణుగోపాల్‌రెడ్డి, కార్పోరేషన్ల డైరెక్టర్లు అ బ్బూరి రమేష్‌నాయుడు,కంచర్ల మాధవి, టిడిపి నాయ కులు పరిటాల సత్యనారాయణ, ఎల్.వి.రమణయ్య, దోర్నాదుల సురేష్‌బాబు, ఇం దూరు వెంకటర మణారెడ్డి, తోడేటి వెంకటయ్య, రేష్మ, రబ్బాని, నాగులూరు చిన్నబ్బయ్య, తోట సందీప్, కాపా వెంకటసుబ్బయ్య, కొప్పోలు చిన్నపరెడ్డి, హయత్‌బాషా , కాటంరెడ్డి నర్శింహారెడ్డి, మునగపాటి సునీత, వైసిపి నాకులు సయ్యద్ జమీర్‌బాష, ముజీబుల్లా , నోటి వినయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆగి వున్న ఆటోను ఢీకొన్న లారీ
- పలువురు మహిళలకు తీవ్ర గాయాలు

చిల్లకూరు, మార్చి 17, ప్రభాతవార్త చిల్లకూరు పోలీస్ స్టేషన్ సమీపంలో జాతీయ రహదారి ప్రక్కన ఆగి ఉన్న ఆటోను వెనక నుండి లారీ ఢీకొన్న ప్రమాదంలో పలువురు మహి ళలకు గాయాలయ్యాయి. చిల్లకూరు మండల పరిధిలోని కోట క్రాస్ రోడ్ సమీపంలో ఉన్న రైటర్ సత్రం ఎస్టి కాలనీకి చెం దిన తిరుమల శెట్టి, వెంకట రమణమ్మ, అద్దంకి బుజ్జమ్మ, తిరుమల శెట్టి లక్ష్మమ్మ, వాడవని సుగుణ, శ్రావణి పొదుపు మహిళలు ఆటోలో చిల్లకూరు మండల కేంద్రంలో ఉన్న పొ దుపు కార్యాలయానికి వచ్చి తిరిగి వెళుతుండగా ఈ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో మహిళలకు తీవ్ర గాయాలు కావడంతో సమాచారం అందుకున్న 108 ఈఎంటి కృష్ణ, పైలెట్ పెంచలయ్య సకాలంలో అక్కడకు చేరుకుని గాయపడిన మహిళలకు ప్రాథమిక చికిత్స అందజేసి గూడూరు ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. లారీ డ్రైవర్‌ను అదుపులో తీసుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

గూడూరు, మార్చి 17, ప్రభాతవార్త స్థానిక గమ్మళ్లపాళెం ప్రాంతానికి చెందిన రఘు(35) అనే యువకుడు ఆసుపత్రి రోడ్డులోని ఓ ఫోటో ల్యా బ్లో పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో తన స్నేహితుడితో కలసి మోటార్ సైకిల్ పై బైపాస్ రోడ్డు వైపుకు వెళ్తుండగా, అదే సమయంలో సాయి బాబా గుడి సమీపంలో ఎదురుగా నడిచి వస్తున్న ఓ వ్యక్తిని తప్పించ బోయి అదుపుతప్పి మోటార్ సైకిల్ రోడ్డుపై బోల్తా పడింది. దీంతో మోటార్ సైకిల్ వెనుక కూర్చుని ప్రయాణిస్తున్న రఘు కిందపడడంతో అక్కడిక్కడకే మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి ఎస్ఐ తిరుపతయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోటరీ వెస్ట్ క్లబ్‌చే క్రీడాకారులకు పౌష్టికాహారం పంపిణీ

గూడూరు, మార్చి 17, ప్రభాతవార్త క్రీడలతోనే శరీర దృఢత్వం, మానసికోల్లాసం కలుగుతుందని రోటరీ వెస్ట్ క్లబ్ అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. గూడూరు పట్టణంలోని డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్లో రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్రీలక్ష్మి, పి.ఎం.రావుల దాతృత్వంతో క్రీడాకా రులకు పౌష్టికాహారం కోసం నగదు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రొటేరియన్ ఎల్లసిరి గోపాల్ రెడ్డి, శ్రీకంటి రామ్మోహన్ రావు, ట్రైని వాసు గౌడ్, బండి ధనుంజయ రెడ్డి, నెలబల్లి సిద్ధారెడ్డి, ఎన్ కృష్ణంరాజు, చోళవరం గిరిబాబు, సుబ్రహ్మణ్యం, కోట కృష్ణ, బలరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అరుంధతీయవాడ యుపిహెచ్‌సిని తనిఖీ చేసిన అడిషనల్ డిఎంఅండ్‌హెచ్ఒ

ఆత్మకూరు, మార్చి 17, ప్రభాతవార్త : ఆత్మ కూరు పట్టణంలోని అరుంధతీయవాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని మంగళవారం అడిష నల్ డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ ఖాదరఖ్‌వలి ఆక స్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన ల్యాబ్‌లోని రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిరోజూ నిర్వహించే పరిక్షల వివరాలను, రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అం దించడంలో నిర్లక్ష్యం వహించరాదన్నారు. ఈకార్యక్రమంలో వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేస్తాం

కోట, మార్చి 17 ప్రభాతవార్త కోటలోని 30 పడకల ప్రభుత్వాసుపత్రిని మరింత అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకుం టామని ఎంపిడిఓ దిలీప్‌కుమార్ చెప్పారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో మంగళవారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఆసుపత్రి అభివృద్ధి కమి టీకి ప్రభుత్వం రూ.5 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులను ఆసుపత్రి ప్రాంగణంలో సిసి కెమెరాలు ఏర్పాటు, పోస్టుమార్టం గదిలో ఫ్రీజర్ బాక్సు ఏర్పాటు, ఆసుపత్రి ముందు గ్రిల్స్ ఏర్పాటు, ప్రసూతి గదిలో ఆధునిక విద్యుత్ వసతి ఏర్పా టు చేసే విధంగా తీర్మానించారు. టిడిపి నాయకులు జలీల్ అహ్మద్, మెడికల్ ఆఫీసర్ డోమ ప్రియరావు, ఎఎంసి ఛైర్మన్ ప్రమీల, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు షంషుద్దిన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

కోట, మార్చి 17 ప్రభాతవార్త రాష్ట్రప్ర భుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతన్నా మీ కోసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం కోట మండలంలో 13 బృందాలు ఇంటింటా తిరిగి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. ఈ క్రమంలో చెందోడు గ్రామంలో మండల వ్యవసాయాధికారి సుచేంద్రప్రసాద్ పాల్గొ న్నారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయానికి యాంత్రీకరణ జోడించి అధిక దిగుబడులు సాధించేందుకు రైతులకు సూచించారు. అధిక ఎరువులు, పురుగుమందులు వినియోగించి భూమి సారవంతం కోల్పోయేలా చేయవద్దని కోరారు. సేంద్రియ ఎరువులు ఎక్కువగా వినియోగించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై కరపత్రాలు పంపిణీ చేశారు. అంతకుముందు సీఎం సందేశాన్ని చదివి వినిపించారు.

పురుగులమందు తాగి ఆత్మహత్య

కోట, మార్చి 17 ప్రభాతవార్త కోట మండలం చిట్టేడు గ్రామానికి చెందిన లక్ష్మయ్య (29) అనే యువకుడు కుటుంబ కలహాల నేపథ్యంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడాడు. ఆ మేరకు బంధువులు నెల్లూరులోని ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయించారు. ఈ నేపథ్యంలో మంగళవారం చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్ఐ పవన్‌కుమార్ తెలిపారు.

కరెంటోళ్ల జనబాటలో ప్రజా సమస్యలపై తక్షణ స్పందన
- ఎస్ఈ కే.రాఘవేంద్రం

నెల్లూరు, మార్చి 17, ప్రభాతవార్త-వైద్యం కరెం టోళ్ళ జనబాట కార్యక్రమంలో భాగంగా జిల్లా సూ పరింటెండింగ్ ఇంజనీర్ కే.రాఘవేంద్రం నెల్లూరు టౌన్ డివిజన్ పరిదిలోని ఏకే నగర్ సెక్షన్‌లో జ్యో తి నగర్ ప్రాంతాన్ని పర్యటించారు. ఈ సంద ర్భంగా జ్యోతి నగర్‌లోని కొన్ని ప్రదేశాలలో విద్యు త్ సరఫరాకు అంతరాయం కలగకుండా చెట్ల కొ మ్మలను తొలగించాల్సిందిగా సిబ్బందికి సూచనలు ఇచ్చా రు. అలాగే పనులు ప్రారంభించే ముందు ప్రస్తుత పరిస్థితిని ఫోటోల రూపంలో నమోదు చేసి, అదే రోజు లోపలే తగిన రిపేర్లు పూర్తి చేసి, అనంతరం ఫో టోలు తీసి యాప్‌లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. లూస్ లైన్లు ఉన్నచో వెంటనే సరి చేయాలని స్పష్టం చేశారు. అలాగే ఈ జనబాట కార్యక్రమం ద్వారా సూ ర్య ఘర్ పథకం గురించి ప్రజలకు విస్తృతంగా అవగా హన కల్పించాలని సూచించారు. వినియోగదారులకు సంతృప్తికర సేవలు అందుతున్నాయో, క్షేత్ర స్థాయి లోఎలాంటి సమస్యలు ఉన్నాయో అన్న విషయాలను తెలుసుకొని, వాటిని తక్షణమే పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాన్ని సీఎండీ ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకున్న వినియోగదారుడి ఇంటిని సందర్శించి సోలార్ ప్యా నెల్స్ అమరికి, లైటింగ్ ఎరస్టర్ ఏర్పాటు, నాణ్యత తదితర అంశాలను పరిశీలించారు. అలాగే సోలార్ విద్యుత్ వినియోగం ద్వారా కరెంట్ బిల్లులో వచ్చిన మార్పులను వినియోగదారుని అడిగి తెలుసుకున్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఫీల్డ్‌లో పని చేసే విద్యుత్ సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఉదయం వేళల్లోనే పనుల ను పూర్తి చేసి, అధిక ఉష్ణోగ్రతల సమయంలో పనుల ను తగ్గించుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ టెక్నికల్ శేషాద్రి బాలచంద్ర, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్(నెల్లూరు టౌన్) శ్రీధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ అశోక్, అసిస్టెంట్ ఇంజనీర్ విజయ్ కుమార్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

పీఆర్ఎన్‌లో శుభదిన్ కా తిథి భోజన్



కోవూరు, మార్చి 17 ప్రభాతవార్త : పచ్చిపాల రామనాథమ్మ జి ల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న జ యకుమారి తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో విద్య నభ్యసిస్తున్న 700 మంది విద్యార్థినులకు శుభదిన్ కాతిథి భోజన్ కార్య క్రమంలో భాగంగా చాక్లె ట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఇటువంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన జయకుమారిని ప్రధానోపాధ్యాయురాలు సోఫియా కిరణ్మయి ప్రత్యేకంగా అభినందించారు. కక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

సకాలంలో సరుకులు పంపిణీ చేయాలి

కోవూరు, మార్చి 17 ప్రభాతవార్త : కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న రేషన్ డీల ర్లు సకాలంలో సరుకులను కార్డుదారులకు అం దించేలా తగు చొరవ తీసుకోవాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. కోవూరులోని తహ సీల్దార్ కార్యాలయంలో మంగళవారం కోవూరు మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన డీలర్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన వేళలను ప్రతి డీలర్ పాటించాలన్నారు. 60 సంవత్సరాలు దాటిన వృద్ధుల ఇంటికి వెళ్లి రేషన్ పంపిణీ తప్పక జరగాలన్నారు. ఈ విషయంలో కార్డుదారులను ఇబ్బం దులకు గురిచేస్తే అటువంటి డీలర్లపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రేషన్ డీలర్ల అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి, మండల డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లికార్జునరావు, డీలర్లు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

కోవూరు, మార్చి 17 ప్రభాతవార్త : కోవూరు ప్రాజెక్టు పరిధిలోని కోవూరు, బుచ్చి మండ లాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను మరింత ఆద ర్శవంతంగా తీర్చిదిద్దేలా అంగన్‌వాడీ కార్య కర్తలు తగు చొరవ తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీ పీవో శారద అన్నారు. కోవూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో మంగళవారం కోవూరు, బుచ్చి మండలాలకు సంబంధించిన అంగన్‌వాడీ కార్య కర్తలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను తప్పక అందించాలన్నారు. అదేవిధంగా సక్ష పథకం కింద ఎంపిక చేసిన అంగన్‌వాడీ కేంద్రాల్లో గతంలో టీవీలు, వాటర్ ఫిల్టర్‌లు, అందజేయడం జరిగిందని, వాటిని వారు పూరి స్థాయిలో ఉపయోగించుకునేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. టీవీల ద్వారా విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలను చూపించేలా దృష్టి పెట్టాలన్నారు. గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని క్రమం తప్ప కుండా అందజేయాలన్నారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో బాల్య వివాహాలపై తల్లులకు అవగాహన కల్పించేలా అంగన్‌వాడీ కార్యకర్త ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ప్రమీల, సుమిత్ర, పద్మావతి, తదితరులు ఉన్నారు.

బ్యాంక్ రుణాలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి

కోవూరు, మార్చి 17 ప్రభాతవార్త : అర్హత కలిగిన పొదుపు మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించేలా వీవోఏలు పూర్తిస్థాయిలో సహకరిం చాలని కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్ శ్రీనివాసరావు అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం ఎస్‌బీఐ, కెనరా బ్యాంకుల మేనేజర్లు వీవో ఏలు పొదుపు మహిళలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ప్రణా ళికాబద్ధంగా బ్యాంక్ రుణాలను తీసుకుని వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏదో బ్యాంకులు రుణం ఇస్తాయి కదా తీసుకుంటామూలే అని కాకుండా స్వయం ఉపాధిపై దృష్టి పెట్టి తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధిలోకి రావాలన్నారు. ఎస్‌బీఐ మేనేజర్ బాలకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి పొదుపు మహిళ లక్షాధికారి కావాలన్న ఆశయంతో బ్యాంకుల ద్వారా విరివిగా రుణాలు అందిస్తుందని, అయితే వాటిని సక్రమంగా వినియోగించుకుని అభివృద్ధిలోకి వచ్చినప్పుడే ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం నెరవేరుతుందన్నారు. అర్హత కలిగిన పొదుపు మహిళలకు రుణాలు ఇప్పించేలా వీవోఏలు కూడా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఏపీఎం సుబ్బారాజు మాట్లాడుతూ కోవూరు మండలంలో రికవరీ 95 శాతం పైగా ఉందని, తమ మండలంలోని పొదుపు మహిళలు సక్రమంగా అభివృద్ధిలోకి వస్తున్నారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సీసీలు రాజశేఖర్, మురళి, రాము, శోభ, పలు సూచనలు చేశారు.

ఘనంగా పల్లకి సేవ

కోవూరు, మార్చి 17 ప్రభాతవార్త : కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో పాల్గుణ మాస మంగ ళవారం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజా చా ర్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి నాగవలి పత్రాలతో ప్రత్యేక పూజలు చేవట్టారు. ఈ సందర్భంగా స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుత్విక్‌లు సుబ్బయ్య స్వామి, నందకిషోర్ స్వామి, భక్తులు ఉన్నారు.

సుస్థిరమైన అభివృద్ధికి ప్రజాప్రతినిధుల సాకారం

కోవూరు, మార్చి 17 ప్రభాతవార్త : కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మం గళవారం సుస్థిరమైన అభివృద్ధి దానికి సం బంధించిన అంశాలపై ఎంపీటీసీ సభ్యులకు, వా ర్డు సభ్యులకు శిక్షణా కార్యక్రమం నిర్వహిం చా రు. ఎంపీడీవో శ్రీహరిరెడ్డి మా ట్లాడుతూ వార్డు సభ్యులు, ఎంపీటీసీల సమిష్టి సహకారంతో గ్రామాల్లో సుస్థిరమైన అభివృద్ధి సాధించేందుకు వీలు కలుగుతుందన్నారు. ఎంపీపీ టి. పార్వతి మాట్లాడుతూ గ్రామాల్లో అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించాలంటే సమిష్టి సహకారం అవసరమన్నారు. డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, సురేష్‌లు పలు సూచనలు చేశారు. అంతకుముందు మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీడియో ద్వారా పలు విషయాలపై వార్డు సభ్యులకు, ఎంపీటీసీ సభ్యులకు అవగాహన కల్పించారు.

నేడు నవాబుపేటలో రైతన్నా మీకోసం

రాపూరు, మార్చి 17, ప్రభాతవార్త : మండల కేంద్రమైన రాపూరు పంచాయితీ పరిధిలోని నవాబుపేట గ్రామంలో బుధవారం రైతన్నా మీకోసం కార్యక్రమం వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, రాపూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాగంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో రైతుల అభివృద్ధి,సంక్షేమం కోరకు చేస్తున్న పథకాలను వివరించనున్నట్లు వారు తెలిపారు. ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం నిర్వ హిస్తున్నట్లు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన, బిజేపి నాయకులు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన వారు కోరారు.

గ్రామ అభివృద్ధి ప్రణాళికలపై యంపీటీసీలకు, వార్డు సభ్యులకు శిక్షణ

రాపూరు, మార్చి 17, ప్రభాతవార్త : గ్రామ అభివృద్ధి ప్రణాళికలపై మంగళవారం రాపూరు మండల ప్రజా పరిషత్ కార్యలయంలో యంపీటీసీలకు, గ్రామ వార్డు వార్డు సభ్యులకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం ఇన్ చార్జ్ మండల అభివృద్ధి అధికారి దశరధ రామి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో బాగంగా ముందుగా డాక్టర్ బిఆర్ ఆంబేద్కర్, గాంధీజీ చిత్రపటాలకు యంపీపీ కుమ్మరిగుంట ప్రసన్న తదితరులు పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం పేదరికం లేని, మెరుగైన జీవనోపాధి, ఆరోగ్యకరమైన గ్రామం, శిశు స్నేహ పూర్వక గ్రామం, నీటి సౌకర్యం, పరిశుభ్రత, మౌళిక సదుపాయలు,సామాజిక భద్రత, మహిళల భద్రత తదితర అంశాలను పంచాయితీలలో ఎలా వుంచాలి అనన విషయాలపై అవగాహన కల్పించారు. డిప్యూటీ యంపీడీఓ శ్రీనివాస రావు, పంచాయితీ కార్యదర్శులు అట్ల కవిత, వార్డు సభ్యులు, యంపీటీసీల తదితరులు వున్నారు.

నేడు దివ్యాంగ శక్తి పథకం ప్రారంభం

కావలి, మార్చి 17 ప్రభాతవార్త : ఏపి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పథకం దివ్యాంగశక్తి(ఆర్టీసి బస్సులలో దివ్యాంగులకు ఉచిత ప్రయాణం) బుధవారం ప్రా రంభిస్తున్నట్లు మంగళవారం ఆర్టీసి డిపో మేనేజర్ డి.ఆది నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఈ పథకాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఉదయం 11:30ని॥లకు రాష్ట్రవ్యా ప్తంగా ప్రారంబిస్తారని తెలిపారు. నియోజ కవర్గ పరిధిలో ఎమ్మెల్యే దగు మాటి వెంకటక్రిష్ణారెడ్డి కూడా ఉదయం 11:30ని॥లకు ఆర్టీసి బస్టాం డులో ప్రారంభిస్తారని తెలిపారు. ఆర్డీఓ రాజశేఖర్, దివ్యాంగ సేవాసంస్థ జిల్లా ఉపాధ్యక్షులు, రోటరీ ఇంటర్‌నేషనల్ జిల్లా గవర్నర్ డాక్టర్ కె.మాదవరెడ్డిలు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఓల ప్రతినిధులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మజ్జిగ చలివేంద్ర ప్రారంభం

బిట్రగుంట మార్చి 17 ప్రభాతవార్త బోగోలు మండలం కొండ బిట్ర గుంట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మద్దులూరి ప్రసాదరావు ఆధ్వ ర్యంలో మజ్జిగ చలివేంద్ర మండల విద్యాశాఖ అధికారి ఎం జయ మ్మ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ వేసవిలో మజ్జిగ చలివేంద్ర ప్రారంభించడం శుభ పరిమాణం అని, 32 సంవత్సరాల నుండి పలుసేవ కార్యక్రమాలు చేయడం అభినందనీయమని వివ రించారు దాత కేజీఆర్వీఎస్ చారిటబుల్ అధినేత సంజయ్ రవి కొండ వారిని అభినందించారు. దాతను కొనియాడారు ఈ కార్యక్రమంలో దాత తరపున ఏ. పద్మ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్. సుజాత సహో పాధ్యాయులు వి.వి బ్రహ్మయ్య సిహెచ్ .విజయలక్ష్మి పాల్గొన్నారు.

కార్పొరేట్ వైద్యాన్ని గిరిజన గడపకు చేర్చిన మంత్రి నారాయణ

నెల్లూరు, మార్చి 17, ప్రభాతవార్త - వైద్యం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొం గూరు నారాయణ అభయహస్తంతో నెల్లూరు సిటీలో నారాయణ నేత్ర జ్యోతి, దంత సురక్ష ఉచిత వైద్య శిబి రాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. పదో రోజు నగరంలోని 5వ డివిజన్ వైకుంటపురంలో నారా యణ వైద్య యజ్ఞం కొనసాగింది. నారాయణ నేత్ర జ్యోతి ద్వారా చూపు మందగించిన వందలాది మంది వృద్ధులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అక్క డికక్కడే నాణ్యమైన కంటి అద్దాలను పంపిణీ చేయడమే కాకుండా, కంటి ఆపరేషన్లు అవసరమైన ప్రతి ఒక్కరికి నారాయణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో శస్త్ర చికిత్సలను పూర్తి ఉచితంగా చేయిస్తూ మంత్రి నారాయణ తన ఉదారతను చాటుకుంటున్నారు. అదే విధంగా నారాయణ దంత సురక్ష పేరుతో చిన్నారుల నుండి పెద్దల వరకు దంత సమస్యలతో బాధపడే పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య చికిత్సలు అందిస్తు న్నారు. నారాయణ మెడికల్ కాలేజీ వైద్యులు మంత్రి నారాయణ సంకల్పాన్ని ప్రతి ఇంటికి చేరువ చేస్తు న్నారు. ప్రజల ఆరోగ్యం బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్న గొప్ప ఆలోచనతో మంత్రి తీసుకున్న చొరవపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. మాటలకే పరిమితం కాకుండా ప్రజా నాయకుడంటే ఎలా ఉండాలో చేతల్లో మాపిస్తున్న మంత్రి నారాయణ పేద, గిరిజన, దళిత వాడల్లో నీరాజనాలు అందుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ వైద్య కళాశాల కంటి వైద్య నిపుణులు డాక్టర్ హెప్సిబా, డాక్టర్ కీర్తికా, దంత వైద్య నిపుణురాలు డాక్టర్ అనురాధ, డివిజన్ ప్రెసిడెంట్ గంగాధర్, నగర అధ్యక్షుడు మామిడాల మధు, ఉపాధ్యక్షులు బాలిరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి శశికుమార్, జనరల్ సెక్రటరీ హేమంత్, యూనిట్ ఇన్‌చార్జీలు షేక్ అబీబ్, దరిసి ప్రసాద్, రోసిరెడ్డి, వెంకటేష్, రంగయ్య, లెక్కల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

20న డాక్టర్ సుబ్బారావు వ్యక్తిత్వ వికాస్ శిక్షణ

కొడవలూరు,మార్చి 17, ప్రభాతవార్త : ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్.సుబ్బారావు వ్యక్తిత్వ వికాస్ శిక్ష ణ కార్యక్రమం 20న బుచ్చిరెడ్డిపాలెం శ్రీదర్శి లక్ష్ మీనరసయ్య ఫంక్షన్ హాల్ నందు నిర్వ హించడం జరుగుతుందని సమన్వయకర్త గుంజి నాగ భూషణం మండలం లోని గండవరం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు బైనా లక్ష్మీకాం తంకు కర పత్రం అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ మంచి,సమాజ నిర్మాణం కోసం ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసం పై శిక్షణ ఇవ్వనున్నారు. అలాగే నశించి పోతున్న మానవ విలువలు, ఇగో, మైండ్ రీ ప్రోగ్రామింగ్ మొదలైన అంశాలపై విద్యా ర్థులకు, టీచర్లకు , ఎడ్యుకేటర్స్, పేరెంట్స్ కి అవగాహన కల్పిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ఆసక్తి వున్న వారు ఫోన్ నెంబర్ 9491341356ను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

వైఎస్ఆర్ నగర్‌లో మెగా వైద్య శిబిరం

నెల్లూరు, మార్చి 17, ప్రభాతవార్త-వైద్యం : నెల్లూరు టౌన్ లోని నవజీవన్ సంస్థ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా వైఎస్ఆ ర్ నగర్‌లో రవిచంద్ర గిరిజన కాలనీలో మెగా వై ద్య శిబిరం జరిగింది. ఈ కార్యక్రమం ను నె ల్లూరు లోని ఐటీడి ఎ ప్రాజెక్ట్ విద్యా పర్య వేక్షణ అధికారి ఎల్లసిరి శాంతి కుమారి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించిరి. ఈ కార్యక్రమం లోవైఎస్ఆర్ నగర్ ప్రాథమిక వైద్య కేంద్రం వైద్యాధికారి ఇమ్రాన్, డా॥మేఘనాధ్, డా॥ప్రమాద, డా॥అన్విత, డా॥మేఘనాధ్ చౌదరి, వారి సిబ్బంది మూడు వందల మంది రోగులకు పరిక్షలు చేసి అవసరమైన ఔషదాలు అందచేసిరి. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ పి4 అధికారి హిమ శేఖర్, ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ ప్రాజెక్ట్ మేనేజర్ ప్రభావతి, వారి సిబ్బంది, నవజీవన్ సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ విజయ భాస్కర్, అకౌంటెంట్ చెంబేటీ రవి, అనీలా గ్రేస్, జీవన్ కుమార్, సురేష్, శివమ్మ, రాణి, బాబు, సీతమ్మ, దొరసాణమ్మ, షకీలా, కోమలి తదితరులు పాల్గొని సేవలు అందించిరి.

ఘనంగా హరివిల్లు ఉగాది పురస్కారాలు

నెల్లూరు, మార్చి 17, ప్రభాతవార్త : పరాభ నామ ఉగాది నూతన సంవత్సరాన్ని పురస్క రించుకుని హరి విల్లు క్రియేషన్స్ ఆధ్వర్యంలో సోమవారం నాడు నెల్లూరు టౌన్ హాల్ లో జరి గిన హరివిల్లు ఉగాది పుర స్కారాల ప్రధాన ఉత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.

స్థలదాత గడి ప్రభాకర్‌రెడ్డిని సన్మానించిన మంత్రి ఆనం

సంగం మార్చి 17 ప్రభాతవార్త సంగం మండలం అన్నారెడ్డి పాళెం గ్రామంలో విలేజి హెల్త్ సెంటర్‌కి స్థలాన్ని ఇచ్చిన స్థల దాత గడి ప్రభాకర్‌రెడ్డిని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శాలువా కప్పి సన్మానించారు. విలేజి హెల్త్ సెంటర్‌కి స్థలాన్ని ఇచ్చినందుకు ఆయనను అభినందించారు.

ఆత్మరామస్వామి వారిని దర్శించుకున్న మంత్రి ఆనం

సంగం మార్చి 17 ప్రభాతవార్త సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలోని ఆత్మారామస్వామి వారిని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, కిమ్స్ హాస్పటల్ డైరక్టర్ తాళ్లూరు గిరినాయుడుతో కలిసి దర్శించుకున్నారు. నాయకులు బండా హరికిషోర్‌రెడ్డి, మెట్టు విజయకష్ణారెడ్డి నేతృత్వంలో ఆల యంలో పూర్ణ కుంభంతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. అర్చకులు వేదగిరి సత్యనారాయణ చార్యలు , వెంకటరమణ దీక్షితులు మంత్రి పేరుమీద పూజలు నిర్వహించారు. అనంతరం ప్రసాదాలు అందజేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

చిల్లకూరు, మార్చి 17, ప్రభాతవార్త చిల్లకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చిల్లకూరు పి.ఏ.సి.ఎస్ అధ్యక్షులు కొండా రామచంద్రారెడ్డి, ఏడి గోపీనాయక్ మండల వ్యవసాయ అధికారిని భవాని చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతుల సమావేశంలో ఏడి మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన దాన్యం అమ్మే విషయంలో దళారుల చేతిలో మోసపోకూడనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో భాగంగా ఈరోజు మండలంలోని చిల్లకూరు, ముత్యాలపాడు, చింతవరం ఈ మూడు క్లస్టర్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ధాన్యం అమ్మిన 24 గంటల్లో నగదు జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు. వ్యవసాయ సహకార సంఘం సీఈవో రాజనేని రామానాయుడు, యూనిట్ కో కన్వీనర్ దాసరి రాంప్రసాద్‌యాదవ్, సంఘసిబ్బంది రాధాకృష్ణయ్యమల్లేశ్వరయ్య, సలీం,నవీన్,చంద్ర,రైతులు, పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో లిటిల్ ఏంజెల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

చిల్లకూరు, మార్చి 17, ప్రభాతవార్త ఈ నెల 11వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ అసోసియేషన్ కృష్ణా జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఆంధ్రప్రదేశ్ పర్యవేక్షణలో నూజివీడులోని శ్రీ పార్థసారథి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఆర్చరీ ఛాంపియన్‌షిప్ పోటీలలో లిటిల్ ఏంజెల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. అండర్ 10 రికర్వ్ విభాగంలో ఇనుకూర్తి వెంకట సాయి (4వ తరగతి) గోల్డ్ మెడల్ సాధించగా, జె.కిర్తిక్ రెడ్డి (4వ తరగతి) బ్రాంజ్ మెడల్ సాధించారు. అండర్ 10 ఇండియన్ రౌండ్ విభాగంలో కోలె అనంత లక్ష్మి నరసింహ (4వ తరగతి) బ్రాంజ్ మెడల్ గెలుచుకున్నారు. అండర్ 13 కాంపౌండ్ రౌండ్ విభాగంలో పల్లం లక్ష్మి షణ్ముఖ మణిదీప్ (5వ తరగతి) గౌతమ్ (2వ తరగతి) ఎం.జయంత్ కస్తూరి (6వ తరగతి) ప్రతిభ కనబరిచి, ఈ నెల 26వ తేదీ నుండి ఏప్రిల్ 5 వరకు గుంటూరు లోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నాలజికల్ యూనివర్సిటీలో నిర్వహించనున్న జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ నమః శివాయ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విజేత క్రీడాకారులును, వారి కోచ్ టి. శివశంకర్‌ను పాఠశాల కరస్పాండెంట్ బి.శ్రీకాంత్ రెడ్డి అభినందించారు.

క్యాన్సర్ చికిత్సలో రికన్‌స్ట్రక్టివ్ సర్జరీ (పునర్నిర్మాణ శస్త్ర చికిత్స) ప్రాముఖ్యత

నెల్లూరు, మార్చి 17, ప్రభాతవార్త – వైద్యం క్యాన్సర్ చికిత్సలో భాగంగా కణితిని సమర్థవంతంగా తొలగించడం చాలా ముఖ్యం. యితే ఈ శస్త్ర చికిత్సలు కొన్ని సార్లు రోగి శరీరంలోని భాగాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయి. ఇక్కడే రికన్ స్ట్రక్టివ్ సర్జరీ(పునర్నిర్మాణ శస్త్ర చికిత్స) యొక్క ప్రాముఖ్యత స్పష్టమవుతుంది. ఇది కేవలం ఆరోగ్య సమస్యను పరిష్కరించడం మాత్రమే కాదు, రోగి యొక్క జీవిత నాణ్యతను పునరుద్ధరించడంపై దృష్టి పెడుతుంది అని మెడికవర్ హాస్పిటల్ నెల్లూరు కన్సల్టెంట్ సర్జకల్ ఆంకలజిస్ట్ సొడేపల్లి అవినాష్ తెలిపారు. పునర్నిర్మాణ శస్త్ర చికిత్స క్యాన్సరన తొలగించిన తర్వాత ఏర్పడిన లోపాలను సరి చేస్తుంది. ఇది దెబ్బతిన్న శరీర భాగాల రూపాన్ని, పనితీరును తిరిగి మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఉదాహరణకు, రొమ్ము క్యాన్సర్ చికిత్సలో మాసెక్టమీ(రొమ్ము తొలగింపు) తర్వాత రొమ్ము పునర్నిర్మాణం సర్వసాధారణం. అలాగే తల, మెడ క్యాన్సర్ శస్త్ర చికిత్సల తర్వాత ముఖ కవళికలను, నోటి భాగాలను పునరుద్ధరించడం, లేదా సార్కోమా తొలగింపు తర్వాత అవయవాల పునర్నిర్మాణం వంటివి దీని కిందకు వస్తాయి. ఈ శస్త్ర చికిత్సలు కేవలం శారీరక మార్పులకే కాకుండా, రోగుల మానసిక ఆరోగ్యానికి కూడా చాలా తోడ్పడతాయి. ఇది వారి ఆత్మవిశ్వాసాన్ని సామాజిక జీవితాన్ని మురుగుపరుస్తుంది. క్యాన్సర్ ప్రయాణం తర్వాత వారు సాధారణ, పూర్తి జీవితాన్ని గడపడానికి సహాయపడుతుంది. మెడికవర్ హాస్పిటల్స్ వద్ద,మా అంకాలజిస్టులు , ప్లాస్టిక్ సర్జన్‌ల నిపుణుల బృందం సమగ్ర, బహుళ- విభాగాల విధానన్ని అనుసరించి కలిసి పని చేస్తుంది. ప్రతి రోగికి వ్యక్తిగతీకరించిన పునర్నిర్మాణ చికిత్సా ప్రణాళికలను రూపొందించి, వాఇకి అత్యుత్తమ సంరక్షణను అందిస్తాము, తద్వారా వారు ఆరోగ్యకరమైన పూర్తి జీవితాన్ని గడపగలరు.

రంజాన్ తోపాను పంపిణి చేసిన మైనార్టీ నాయకులు

బుచ్చి మార్చి 17 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం పట్టణం ఖాజానగర్‌లోని ఏడవవార్డు మైనార్టీ యువత ఆధ్వర్యంలో పేద ముస్లీం సోదరులకు రంజాన్ తోపాను పంపిణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి 50 మంది నిరుపేద కుటుంబాలను గుర్తించి రంజాన్ తోపాను అందజేశారు. రంజాను పండుగను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని ఉద్దేశంతో పేదవారికి రంజాన్ తోపాను అందించడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరు సేవా భావంతో మెలిగి తమ సమీపంలోఉన్న పేదవారికి అండగా నిలవాలని కోరారు. ఈకార్యక్రమంలో మైనార్టీ నాయకులు సుభానీ,తక్మీల్, నయాజ్, ఆబిద్, రియాజ్ తదితరులు పాల్గోన్నారు.

కావలి కాలువలో గుర్తు తెలియని మృతదేహం

సంగం మార్చి 17 ప్రభాతవార్త సంగం మండలం కావలికాలువలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని స్దానికులు గుర్తుంచారు.విషయం తెలుసుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. మృతి చెందిన వ్యక్తి తిరమన తిప్పకు చెందిన కొమరగిరి పెంచలయ్య (30)గా గుర్తించారు.

ఎమ్మెల్యే మాట అభివృద్ధికి బాట
టిడిపి నేత వంశీకృష్ణారెడ్డి

విడవలూరు, మార్చి 17 ప్రభాతవార్త : అభివృద్ధినిచూసి ఓర్వలేక,అడ్డుకునే ప్రయత్నాలు చేయడం మంచిది కాదని టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండలం ఊటుకూరు గ్రామ సచివాలయంలో కూటమి నాయకులు మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు వంశీకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ కాలువ,రోడ్డు పనులు ప్రారంభించక ముందే ఇరిగేషన్ అనుమతులు తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే కాలువ పనులు జరిగే సమయంలో 9 మందికి ఇళ్ల స్థలాల పో వడం జరుగుతుందని, స్థానిక ఎమ్మెల్యే దృష్టికి లబ్ధిదారులను తీసుకెళ్లడం జరిగింది.స్పందించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి 9 మంది లబ్ధిదారులకు న్యాయం చేస్తాను,ఎవరు కూడా అధైర్య పడద్దని ఆమె హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామం కోసం జరుగుతున్న అభివృద్ధిని చూసి కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. ఇలాంటి ప్రచారాలు మరోసారి జరిగినట్లయితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కనుపర్తి నాగేంద్ర,ఎంపీపీఏకులశేషమ్మ,గ్రామ సర్పంచ్ చౌటూరు వెంకట శేషమ్మ ఈదురువిజయకుమార్, ఉదయ్‌కు మార్, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏపీలో వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ కింద 99 రకాల ఉత్పత్తులు గుర్తింపు

నెల్లూరు, మార్చి 17, ప్రభాతవార్త : లోక్ సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు కేంద్రమంత్రి సమాధానం ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా నెల్లూరు జిల్లాలో గుర్తించి, ప్రోత్సహించిన ఒక జిల్లా ఒక ఉత్పత్తి (ODOP) వస్తువుల వివరాలు, ఈ స్కీమ్ కింద ఖర్చు చేసిన నిధుల వివరాలు తెలియజేయాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు లోక్ సభలో మంగళవారం ఆయన పలు అంశాలపై ఆరాతీశారు. గత అయిదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో ODOP ఉత్పత్తుల అమ్మకం ద్వారా ఆర్జించిన మొత్తం ఆదాయం, కల్పించిన ఉపాధి పై ప్రశ్నించారు. ఇందులో నిమగ్నమైన పారిశ్రామికవేత్తలకు, ముఖ్యంగా మహిళా పారిశ్రామికవేత్తలకు, అందించిన మద్దతు, గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా, నెల్లూరు జిల్లాలలో ODOP సంబంధిత వ్యాపారాభివృద్ధి అమలు కోసం వినియోగించిన మొత్తం నిధులపై వివరాలు కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద సమాధానం ఇచ్చారు. ఒక జిల్లా ఒక ఉత్పత్తి (ODOP) అనేది అన్ని ప్రాంతాలలో సంపూర్ణ వృద్ధిని సాధించేందుకు, దేశంలోని ప్రతి జిల్లా నుండి కనీసం ఒక ఉత్పత్తిని ఎంపిక చేసి, దానికి బ్రాండింగ్ చేసి, ప్రోత్సహించే లక్ష్యంతో పరిశ్రమల ప్రోత్సాహక అంతర్గత వాణిజ్య శాఖ (DPIIT) చేపట్టిన ఒక కార్యక్రమమన్నారు. ODOP ఉత్పత్తుల ఎంపికను ఆయా రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంత (UT) ప్రభుత్వాలు చేపడతాయనీ, . ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 26 జిల్లాల నుండి 99 ఉత్పత్తులను గుర్తించిందన్నారు. అందులో నెల్లూరు జిల్లా నుంచి ఉదయగిరి చెక్క నగిషీ వస్తువులు, పాటూరు కాటన్ సిల్క్ సారీస్ ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచారం మేరకు నెల్లూరులో పాటూరు చీరల ద్వారా గత ఐదేళ్లలో మొత్తం 52.50 కోట్ల వ్యాపారం జరగగా.. 2850 మందికి ఉపాధి లభించిందని చెప్పారు. ఈ పథకం కింద 42.50 కోట్ల వాణిజ్యం జరిగిందన్నారు. చేనేత, వస్త్ర ఉత్పత్తుల కోసం, రాష్ట్ర ప్రభుత్వం వివిధ ఎగ్జిబిషన్లు, ఇకామర్స్ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, ఎక్స్‌పోర్ట్, సోషల్ మీడియా బొటిక్ భాగస్వామ్యాల ద్వారా, ముఖ్యంగా ఉప్పాడ జామ్దాని, వెంకటగిరి కాటన్ చీరలు, పొందూరు ధోతీషర్టింగ్స్, మదనపల్లె సిల్క్ చీరలపై ప్రత్యేక దృష్టి సారించి, ODOP ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలను అందిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమం కింద సుమారు 30 మహిళా పారిశ్రామికవేత్తలకు రూ.35.52 కోట్ల మొత్తం కేటాయించబడిందన్నారు. గత ఐదేళ్లలో ODOP కింద రాష్ట్రవ్యాప్తంగా 15841 మంది లబ్ధిదారులకు 118.40 కోట్ల ఆర్థిక సహకారం అందించినట్లు తెలిపారు. ఇక నెల్లూరు జిల్లాలో 762 మందికి 6.25 కోట్ల లబ్ది కలిగిందని చెప్పారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ODOP ఉత్పత్తులకు సంబంధించి ఎటువంటి నిధులు కేటాయించలేదని, అయినప్పటికీ, వ్యాపార ప్రదర్శనలను ప్రోత్సహించడానికి, విస్తరించడానికి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చేనేత వస్త్ర పరిశ్రమల శాఖ ద్వారా అన్ని వీదీవీశి చేనేత ఉత్పత్తులకు ప్రత్యేక స్టాల్ కేటాయింపులు చేస్తోందని పేర్కొన్నారు.

కార్పోరేషన్ ఆదీనంలో ఉన్న మార్కెట్లకు బహిరంగవేలం నిర్వహించిన కమిషనర్

నెల్లూరు కార్పోరేషన్, మార్చి 17 ప్రభాతవార్త : నెల్లూరు నగరపాలక సంస్థ ఆదీనంలో ఉన్న మార్కెట్లు, గొర్రెల, పశుల గంజీ ఖానాలకు సంబంధించి 2026-27 సంవత్సరంకు గానూ 12 నెలల కాల పరిమితితో బహిరంగ వేలాన్ని కార్యాలయంలోని రెవెన్యూ విభాగంలో మంగళవారం నిర్వహించారు. డైకస్‌రోడ్డు, శెట్టిగుంటరోడ్డు, మైపాడురోడ్డు ప్రాంతాల్లోని చేపల మార్కెట్లు డైకస్‌రోడ్డులోని చేపల శుభ్రపరుచుగా వచ్చే వ్యర్థాలను సేకరించే వేలంపాటకు కేవలం మత్స్యకారులు సొసైటి వారు మాత్రమే పాల్గొనేలా చర్యలు తీసుకున్నామని కమిషనర్ వైఓ.నందన్ తెలిపారు. డైకస్‌రోడ్డు గొర్రెల గంజి ఖానాకు దరావత్తు రూ.50వేలు కాగా సాల్వెన్సీ రూ.2లక్షలుగా నిర్ధారించారు. డైకస్ రోడ్డు మార్కెట్ పశువుల గంజి ఖానా దరావత్తు రూ.20వేలు కాగా సాల్వెన్సీ రూ.లక్ష మైపాడు రోడ్డు చేపల మార్కెట్ దరావత్తు రెండు లక్షలు కాగా సాల్వెన్సీ 4లక్షలు, మైపాడు రోడ్డులోని చేపలు శుభ్రపరచగా వచ్చు వ్యర్థాలను సేకరించేందుకు దరావత్తు రెండు లక్షలు కాగా సాల్వెన్సీ 4లక్షలుగా నిర్ధారించామని కమిషనర్ తెలిపారు. డైకస్ రోడ్డు మార్కెట్ గొర్రెల గంజి ఖానాకు షేక్ షఫి అహ్మద్ బహిరంగ వేలంలో రూ.4.63లక్షలుపాడుకొన్నారు. మార్కెట్ పశువులగంజి ఖానాను షేక్‌మున్వర్ రూ.87వేలకు, చేపల మార్కెట్‌ను పి.అరుణ రూ.11.05 లక్షలు, చేపల మార్కెట్ వ్యర్థాలు సేకరించేందుకు పి.అరుణ రూ.4.03లక్షలకు పాడుకొన్నారు. మైపాడు రోడ్డులోని శెట్టిగుంట రోడ్డు చేపలమార్కెట్‌కు అభ్యర్థులు ఎవరూ పాల్గొనలేదు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటి కమిషనర్ చెన్నుడు, డిప్యూటి డైరెక్టర్ మాధురి, రెవెన్యూ అధికారులు సయద్, శ్రీనివాసులు, సూపరిండెంట్ విశ్వరత్నవం, రెవెన్యూ ఆర్ఐ క్రిష్ణకిశోర్, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి

మనుబోలు మార్చి 17 ప్రభాతవార్త మనుబోలు మండలం గురివిందపూడి గ్రామంలో హైస్కూల్‌కి నూతనంగా అదనపు గదులను నిర్మిస్తామని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. ఆయన మంగళవారం గ్రామంలో జల్జీవన్ మిషన్ ద్వారా నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకును సిపిరోడ్డును ప్రారంభించారు. 36 లక్షలతో నిర్మించనున్న విలేజ్ హెల్త్ క్లినిక్ భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలోని హైస్కూల్ కు స్థలం పరిపడడం లేదని పక్కనే ఉన్న స్థలా న్ని కొనుగోలు చేసి అందులో అదనపు గదులు నిర్మిస్తామన్నారు. నిధులు లేకపోవడంతో కొన్ని పనులు ఆగిపోయాయన్నారు. వాటిని త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. గ్రామానికి వచ్చే రోడ్డుకు మరమ్మత్తులు చేయిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎంఎంసి చైర్మన్ టిడిపి మండలాద్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య, మస్తాన్‌నాయుడు, చెన్నూరు సుధీర్‌రెడ్డి, మన్నెమాల సుధీర్‌రెడ్డి, మధునాయుడు, సుధీర్‌రెడ్డి సర్వేపల్లి శివకుమార్,శివుడుల రాజాగౌడ్, మోమిడి ప్రసాద్, తాడిపత్తి హనుమ తదితరులు పాల్గోన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి చేసిన మంత్రి ఆనం

సంగం మార్చి 17 ప్రభాతవార్త పేద ,మధ్య తరగతి ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పిస్తు వారికి అన్ని విదాల ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిఅన్నారు. సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలో 12 మంది లబ్దిదారులకు 4.91 లక్షలు విలువైన సిఎం రిలీఫ్ పండ్ చెక్కుల ను మంత్రి అందజేశారు. అలాగే పార్టీ సభ్యత్వం తీసుకొనిప్రమాదంలో మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి 5 లక్షలు భీమా మొత్తన్ని అందజేశారు.ఈ సందర్బంగా మంత్రి ఆనం మాట్లాడుతు వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకోని ఆర్దికంగ ఇబ్బం దులు పడుతున్న కుటుంబాలకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉదారంగా ఆర్దిక సాయం అందించి అండగా నిలుస్తున్నారని చెప్పారు.ఈకార్యక్రమంలో టిడిపినాయకులు, అధికారులు పాల్గోన్నారు.

ముగిసిన ఇంటర్ ప్రధమ సంవత్సరం పబ్లిక్ పరీక్షలు

నెల్లూరు,మార్చి17 ప్రభాతవార్త=విద్య ఫిబ్రవరి 23 నుండి జిల్లాలోని 81 పరీక్షా కేంద్రాల్లో ప్రా రంభమైన ఇంటర్ ప్రధమ సంవత్సరం విద్యార్థుల పబ్లిక్ పరీక్షలు మంగళవారంతో ముగిసాయి. చవరి రోజు నిర్వహించిన కెమిస్ట్రీ పరీక్షకు 2333 4మంది విద్యార్థులు హాజరు కా వాల్సి ఉండగా 22843మంది విద్యా ర్థులు హాజరు అయ్యారు. 491మంది విద్యార్థులు గైర్హాజరైయ్యారు. కాగా బుజ బుజ నెల్లూరులోని ఆర్ఎన్ఆర్, ఆర్ఎల్ రెడ్డి నగర్‌లోని బివికె, ఫతేఖాన్ పేటలోని రవీంద్ర బారతి, కరెంటు ఆఫీసు సెంటర్‌లోని కృష్ణచైతన్య, స్టోన్‌హౌస్‌పేటలోని కేపీసీ కళాశాలల్లోని పరీక్షా కేంద్రాలను ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి(ఆర్ఐఓ) తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆర్ఐఓ టి.వరప్రసాద్‌రావు మాట్లాడుతు గత 20 రోజులూ నిర్వహించిన ప్రధమ సం వత్సరం విద్యార్థుల పరీక్షలు ప్రశాంతంగా ముగియటం సంతోషంగా ఉందన్నారు. ఇందుకోసం అహర్నిశలు శక్తి వంచన లేకుండా కృషిచేసిన తమ సిబ్బందికి, డిఈసి సభ్యులకు, అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే పరీక్షల నిర్వహనలో తమకు సహాయం చేసిన ఇతర శాఖల అధికారులకు కూడా ఆయన ధన్యవాదాలు తెలిపారు. కాగా డివిఈఓ 3 కేంద్రాలను, డిఈసి సభ్యులు 6 కేంద్రాలను, ఫ్లైయింగ్,సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు 32 కేంద్రాలనుతనిఖీచేశారు.ఆర్ఐఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏళ్ల తరబడి ఒకే చోట.. కార్యదర్శుల “తిష్ట“పై చర్యలేవి? : గ్రామ పంచాయతీల్లో పారదర్శకతకు గండి

విడవలూరు,మార్చి17 ప్రభాత వార్త: మండలానికి గ్రామ పంచాయతీలకు వెన్నెముక వంటి పంచాయతీ కార్యదర్శులు ఒకే చోట ఏళ్ల తరబడి తిష్టవేసి పనులు చక్కబెడుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం, కార్యదర్శులను మూడు, ఐదు సంవత్సరాలకు ఒకసారి బదిలీ చేయాలి. కానీ, స్థానిక నాయకుల అండదండలతో,కొన్ని చోట్ల అధికారుల నిర్లక్ష్యం వల్ల కొంతమంది కార్యదర్శులు ఏకంగా ఐదేళ్లకు పైగా ఒకే గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్నారు.ఒకే చోట ఉండటం వల్ల స్థానిక రాజకీయాలతో సంబంధాలు పెరిగి,విధుల నిర్వహణలో పారదర్శకత లోపిస్తుందని విమర్శలు వస్తున్నాయి.పన్నుల వసూళ్లు, పనులు, రికార్డుల నిర్వహణలో అక్రమాలకు అవకాశం ఏర్పడుతోంది. దంపూరు,వావిళ్ళ, కార్యదర్శులు,మరికొందరు పై పలుమార్లు ఆరోపణలు వచ్చినప్పటికీ, అధికారులు బదిలీల విషయంలో మొండి వైఖరి అవలంబిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.గ్రామాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని, వెంటనే ఒకే చోట ఏళ్ల తరబడి పనిచేస్తున్న కార్యదర్శులను బదిలీ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నెల్లూరుపల్లి కొత్తపాలెం
అభివృద్ధిలో నేదురుమల్లి మార్క్

కోట, మార్చి 17 ప్రభాతవార్త కోట మండలం నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామ పంచాయతీలో గత ఐదేళ్లుగా వైసీపీ యువ నాయకుడు నేదురుమల్లి హరిశ్చంద్రారెడ్డి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులు జరిగాయి. గత పంచాయతీ ఎన్నికల్లో వైసీపీ బలపరిచిన బందిల ప్రసన్న అనూహ్య విజయం సాధించారు. ఈ నేపథ్యంలో నేదురుమల్లి హరిశ్చంద్రారెడ్డి అభివృద్ధి పనులు విషయంలో తనదైన ముద్రవేశారు. పెద్ద హరిజనవాడలో ప్రజలు బురదనీళ్లలో నడుస్తూ ఎన్నో సంవత్సరాలుగా ఎంతో ఇబ్బందులుపడ్డారు. ఆ సమస్య గుర్తించిన హరిశ్చంద్రా రెడ్డి ఆ వీధిలో సిమెంటు రోడ్డు వేయించారు. దీంతో దీర్ఘకాలిక సమస్య పరిష్కారమైంది. స్మశానం వద్ద నీళ్ల లేక ఎంతోమంది ఇబ్బందులు పడేవారు. హరిశ్చంద్రారెడ్డి తన సొంత నిధులతో మూడు హ్యాండ్‌బోర్లు వేయించి మానవత్వం చాటుకున్నారు. అగ్రహారం గిరిజన కాలనీలో కూడా తన సొంత నిధులతో హ్యాండ్‌బోర్ వేయించి ఆ కాలనీ వాసులకు దాహార్తి తీర్చారు. సన్న చిన్నకారు రైతులు పండించే ధాన్యాన్ని భద్రపరిచేందుకు వైసీపీ ప్రభుత్వంలో 40లక్షల రూపాయల వ్యయంతో గోడౌన్ నిర్మించి అన్నదాతల కలలు నెరవేర్చారు. 2019-21 సంవత్సరాల్లో తెలుగుగంగ నీటిని వజ్జావారిపాలెం చెరువు ద్వారా కాలువల్లోకి మళ్లించి అక్కడి నుంచి పెన్నక్క చెరువుకు తీసుకొచ్చి రైతుల పంటల ఎండిపోకుండా కాపాడారు. గంగదిబ్బ, అరుంధతీయవాడల్లో మంచినీటి పథకాలు ఏర్పాటు చేశారు. దీంతో ఇంటింటా నీటిని అందించారు. సాగరమాల రోడ్డు నిర్మాణంలో భాగంగా పైపులైన్లు దెబ్బతినడంతో తన సొంత నిధులతో పైపులైన్లు వేయించి గ్రామస్థులకు నీటి సరఫరా అందించారు. పేద విద్యార్థులకు అండ ప్రతిభ కలిగిన పేదవిద్యార్థులకు నేదురుమల్లి హరిశ్చంద్రారెడ్డి అండగా నిలుస్తున్నారు. ఫీజులు చెల్లించలేక ఎంతోమంది విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే హరిశ్చంద్రారెడ్డి తన సొంత నిధులను వెచ్చించారు. అదేవిధంగా గ్రామంలో ఎవరైనా కష్టమంటే నేనున్నానంటూ వారికి ధైర్యం చెప్పి అన్ని విధాలుగా ఆదుకునేందుకు ముందుకొస్తారు. గ్రామంలో ఎవరైనా పేదలు మరణిస్తే తక్షణమే రూ.5 వేలు ఆ కుటుంబానికి హరిశ్చంద్రారెడ్డిఅందజేస్తారు. గత వైసీపీ పాలనలో సొసైటీ ఛైర్మన్ పెనుబోలు శ్యాంప్రసాద్‌రెడ్డి సన్న చిన్నకారు రైతులకు విరివిగా రుణాలు అందజేశారు. శ్యాంప్రసాద్‌రెడ్డి హరిశ్చంద్రారెడ్డికి అన్నివిధాలుగా తోడుగా నిలుస్తున్నారు. తనకు ఐదేళ్లు సహకరించిన గ్రామస్థులకు,పెద్దలకు,అధికారులకు నేదురుమల్లి హరిశ్చంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

కలెక్టర్‌ని కలిసిన టీచర్స్ అసోసియేషన్ నేతలు

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 17, ప్రభాతవార్త ఉపాధ్యాయులపెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ క్యాబిన్లో వైస్సార్ టీచర్స్ అసోసియేషన్ నేతలు, జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్లని కలిసి, వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో ఉపాధ్యాయులు సమస్యలపై చర్చించి. మెమరాండం అందజేశారు. వై ఎస్ ఆర్ టీచర్స్ అసోసియేషన్ తరపున తెలియజేస్తున్న క్రింది సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయలని కలెక్టర్‌ని కోరారు. ఉద్యోగుల జీతాలు పెరిగిన ధరలకు అనుగుణంగా సవరించడానికి వెంటనే పే రివిషన్ కమిషన్ నియమించాలని, పిఆర్‌సి అమలు అయ్యే వరకు ఉద్యోగులకు కనీసం 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని, పెండింగ్ కరువు భత్యాలను (డిఎ) వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగుల సంపాదిత సెలవు (ఈ.ఎల్) బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగులు తమ అవసరాల కోసం దరఖాస్తు చేసిన పీఎఫ్ లోన్స్‌ను ఆలస్యం లేకుండా మంజూరు చేయాలని, గ్రాట్యుటీ, లీవ్ ఎంకాష్మెంట్, కమ్యూటేషన్ వంటి బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం చూపాలని కలెక్టర్‌కి విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె. శివశంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్ కె. మునీర్ జాన్, రాష్ట్ర, జిల్లా నాయకులు ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కె.వాసు, రఘురామరెడ్డి, సుబ్బారెడ్డి, సురేంద్ర, బి.వెంకటేశ్వర్లు దేవరాజు, జిల్లా నాయకులు ఉమామహేశ్వరరావు, రామక్రిష్ణ, ప్రసాద్ అదిశేషగిరిరావు, మహిళ అధ్యక్షులు శ్రీలత, సుమలత తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీల్లో రికవరీ రు.1,39432లు



కలిగిరి,మార్చి17, ప్రభాతవార్త ;కలిగిరి మం డలంలో జరిగిన ఉపాధి హామీ పథకంలో బాగంగా మంగళవారం కలిగిరి సచివాలయం ఆవరణంలో మండల సామాజిక ఆడిట్ జరిగింది. 2024 ;25 ఆర్దిక సంవత్సరానికి గాను మండలంలో రు. 13,72,81, 980 లకు పనులు చేయగా అందులో మంగళవారం జరిగిన ఆడిట్‌లో రు. 1,39,432 లు రికవరీ చేయాల్సిందిగా ఆడిట్ కమిటీ తేల్చిం ది. ఇందులో అత్యదికంగా కలి గిరి పంచాయితీ రు.58,824లు రికవరీకి తేల్చగా అత్యల్పంగా కావలి ముస్తాపురం రు.940లు కట్ట వల సిందిగా కమటీ తేల్చింది. ఇకమండలంలోని అనంతపురం,తూర్పు దూబగుంట,వీర్నకొలు ,,పంచాయితీలలో 100శాతం పను లు జరిగినట్లు కమిటీ తేల్చిం ది.ఇది ఇలా ఉంటే మండలంలో చాలాపంచాయితీలలో పను లు చేయిం చడంలోనూ, మష్టర్లు వేయడంలోనూ,కూలీలలకు డబ్బులు ఇవ్వడంలోనూ పెద్దగా అవినీతి జరి గిందనే వార్తలు గుప్పు మంటున్న తరుణంలో ఆడిట్ పేరుతో మసి పూసి మారేడు కాయ చేశారనే ఆరో పణలు బ లంగా వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా మంగళవారం జరిగిన ఆడిట్ కార్యక్రమంలోచాలామంది పీల్డ్ అసి స్టెంట్లు, సంబంధిత అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.డ్వామా పిడి గంగాబ వాని,డివిఓ విజయలక్ష్మి,యంపిడిఓ ప్రత్యూ ష,యసార్పీరవి,డిఆర్ పి డబ్ల్యు, యన్నార్ ఇజియస్ శిబ్బం ది,పీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో రైతన్న మీ కోసం కార్యక్రమాలు

సైదాపురం, మార్చి 17, ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతన్న మీ కోసం కార్యక్రమాలు వ్యవసాయశాఖ, వాటి అనుబంధ శాఖల సమిష్టితో మండలంలోని పలు గ్రామాల్లో అధికారులు ప్రతి ఇంటికి వెళ్తూ.. రైతన్న మీ కోసంపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఊటుకూరు గ్రామంలో అగ్రికల్చర్ ఏడీఏ బి.శ్రీదేవి, మండల వ్యవసాయశాఖ అధికారిణి హైమావతి సిబ్బందితో కలిసి రైతన్న మీ కోసం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్తూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన సందేశాన్ని వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాలపై రైతులకు తెలియజేశారు. ముఖ్యంగా ఆధారిత పంటలు, అగ్రిటెక్, నీటి భద్రత వంటి పంచ సూత్రాలపై రైతులకు వివరించారు. అలాగే ప్రతి ఇంటి వద్ద రైతులకు మొబైల్‌లో ఫార్మర్ యాప్ డౌన్‌లోడ్ చేసి ఫార్మర్ రిజిస్ట్రేషన్, ఈకేవైసీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దశయ్యనాయుడు, సీనియర్ న్యాయవాది నారాయణరావు, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర, వ్యవసాయ సహాయకురాలు కృప, తదితర శాఖల సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రిని కలిసిన వీరి చలపతిరావు

కొడవలూరు,మార్చి17 ప్రభాతవార్త: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత ,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని తాడేపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ కేంద్ర పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి,సర్వేపల్లి నియోజకవర్గ పరిశీలకులుగా నియమించడంతో వీరి చలపతిరావు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.కొద్దిసేపు పలు అంశాలపై చర్చించారు.